TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 39 | బుధవారం 01-10-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.


## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిస్తే ఫ్రీ కేబుల్ కనెక్షన్..




జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఫ్రీ.. ఫ్రీ.. ఫ్రీ అంటూ వెలసిన కాంగ్రెస్ నేతల బ్యానర్లు డీటీహెచ్, కేబుల్ టీవీ బిల్లులు లేకుండా ఫ్రీగా సరఫరా చేస్తామని వెలసిన కాంగ్రెస్ నేత అంజన్ కుమార్ యాదవ్ బ్యానర్లు

## రక్షకుడే భక్షకుడైన వేళ...!

తొవ్వ డెస్క్ సెప్టెంబర్ 30:



నిజామాబాద్ జైలు సూపరింటెండెంట్ చింతల దశరథంపై లైంగిక వేధింపుల ఆరోపణలు...పోక్సో చట్టం కింద చింతల దశరథ్‌పై కేసు నమోదు.. విచారణ చేపట్టిన జిల్లా మెజిస్ట్రేట్....గతంలో.. చర్లపల్లి జైలు డిప్యూటీ సూపరింటెండెంట్‌గా పని చేసినప్పుడు కూడా ఆరోపణ...వీడియో కాల్ చేస్తేనే పెరోల్‌కి సహకరిస్తానని వేధించాడంటూ.. ఒక ఖైదీ సోదరి ఫిర్యాదు...జైలుకు ములాకత్ కోసం వచ్చే ఖైదీల భార్యలను కూడా లైంగికంగా వేధించాడని ఆరోపణ...ఇప్పుడు మళ్లీ అలాంటి ఆరోపణలే రావడంతో.. ఈ వ్యవహారంపై జిల్లా మెజిస్ట్రేట్ ఫోకస్..చేసినట్టు సమాచారం

## ఈ స్థానిక ఎన్నికలు చెల్లకపోవొచ్చు

### డబ్బులు ఖర్చుచేయకండి

- కోర్టులో చెల్లదని తెలిసినా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించారు
- ఎవరిని మోసం చేయడానికి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని ప్రశ్న
- బీహార్, మహారాష్ట్రలలో రిజర్వేషన్లపై నమోదైన కేసులను సుప్రీంకోర్టు కొట్టివేసిందని వెల్లడి
- కోర్టుకు వెళ్లవద్దని మంత్రులు చెబుతున్నారు.. వెళితే అభ్యంతరమేమిటని ప్రశ్న
- ఈటెల రాజేందర్

తొవ్వ ,డెస్క్ సెప్టెంబర్ 30:



కోర్టులో చెల్లవని తెలిసినా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి గందరగోళానికి గురి చేస్తున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ విమర్శించారు. ఎవరిని మోసం చేయడానికి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని ఆయన ప్రశ్నించారు. హన్మకొండ జిల్లా కమలాపూర్‌లోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ, బీహార్, మహారాష్ట్రలలో రిజర్వేషన్లపై నమోదైన పలు కేసులను సుప్రీంకోర్టు కొట్టివేసిందని అన్నారు. ఎవరూ కోర్టుకు వెళ్లవద్దని ముగ్గురు మంత్రులు చెబుతున్నారని, కోర్టుకు వెళితే అభ్యంతరం ఏమిటని ప్రశ్నిస్తున్నానని ఈటల అన్నారు. ఎన్నికల్లో ఓటు కోసం డబ్బులు ఖర్చు పెట్టవద్దని రాష్ట్ర ఎన్నికల కమిషన్ చెబుతోందని అన్నారు. నల్గొండ జిల్లాలోని గిరిజన తండాల్లో బీసీలు లేకున్నా రిజర్వేషన్ ప్రకటించారని విమర్శించారు. తమ పార్టీ తరఫున శాసనసభలో, మండలిలో పూర్తిగా మద్దతు ఇచ్చామని అన్నారు. రిజర్వేషన్ల విషయంలో బీజేపీని అనవద్దని సూచించారు.

# గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేట పట్టిండు..

### సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు సెటైర్లు



సిద్దిపేట : తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. రేపు సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి. గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలి. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతుబంధు ఇప్పుడైతే రూ. 10000 మేము వస్తే రూ. 15000 ఇస్తామన్నారు. పోయిన వానకాలం రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టిండు. పోయిన యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చిండు మిగతా వాళ్లందరికీ ఎగ్గొట్టిండు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12,000 ఇచ్చిండు. మిగతా మూడు వేలు ఎగ్గొట్టిండు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు బాకీ పడింది. రైతుబంధు రైతుకి ఇస్తాం. కౌలు రైతుకి ఇస్తామన్నారు. ఒక రూపాయి అయినా కౌలు రైతుకు ఇచ్చారా? కరోనా వచ్చినా కేసీఆర్ ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు బంద్ పెట్టిండు గాని రైతులకు రైతుబంధు ఆపలేదు. పెద్ద పెద్ద రైతులకు మాత్రమే కేసీఆర్ రైతు బంధు ఇస్తున్నారు అని అన్నీ అబద్దాలే అన్నాడు. మరి ఇప్పుడు రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నాడు. రాష్ట్రంలో సీలింగ్ ఉంది. 54 ఎకరాల కంటే ఎవరికీ ఎక్కువ భూమి ఉండదు. 25 ఎకరాల మీద ఎంతమందికి తెలంగాణలో భూమి ఉంది అని లెక్క తీస్తే మూడు శాతం మాత్రమే ఉన్నారు. 97 శాతం మంది రైతులు 10 ఎకరాలలోపే ఉన్నారు. కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది అని హరీశ్‌రావు అన్నారు. 200 ఉన్న పెన్షన్‌ని కేసీఆర్ 2000 చేసిండు. పదొంతులు పెన్షన్ పెంచిండు కేసీఆర్. కాంగ్రెస్ 4000 పెన్షన్ ఇస్తా అన్నది ఈరోజు వరకు లేదు. అత్తకు, కోడలు ఇద్దరికీ ఇస్తామన్నారు. రేవంత్ రెడ్డివి అన్నీ గజినీకాంత్ మాటలు.. ఇంటికొక మహిళకు రేవంత్ రెడ్డి రూ. 44 వేల బాకీ పడిండు. రూ. 44000 ఇచ్చినంకనే కాంగ్రెస్ వాళ్ళు ఎవరైనా ఓటు అడగాలి. అంతా మోసం. గాంధీల మాట చెప్పి సంతకాలు పెట్టి బాండ్ పేపర్ రాసిచ్చి ఇంటింటికి పంచిన్రు. ఒక దిక్కు రేవంత్ రెడ్డి సంతకం, మరోదిక్కు భట్టి విక్రమార్క సంతకం పెట్టి గ్యారంటీ పేపర్లు పంచిర్రు. 100 రోజుల్లో ఇస్తామని చెప్పి 700 రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చలేదు. మొదటి క్యాబినెట్‌లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తెస్తామన్నారు 30 క్యాబినెట్‌లైనా ఊసే లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల అమలు గురించి ఎవరైనా అడుగుతారేమో అని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖం చూడట్లేదు. రేవంత్ రెడ్డిని ఎవడు నమ్మేటట్టు లేదని రాహుల్ గాంధీ వచ్చి మాటిచ్చాడు. 4,000 పెన్షన్ ఇప్పిచ్చే గ్యారెంటీ నాది అన్నాడు రాహుల్ గాంధీ. వందరోజుల్లో హామీలు అమలు చేస్తామన్నావు ఏమైంది. అందుకే ఈ బాకీ కార్డును విడుదల చేసాం. 18 ఏళ్లు నిండిన ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద రూ. 2,500 ఇస్తామన్నారు. మాట్లాడితే మహిళలను కోటీశ్వరులని చేస్తామంటారు. ఎవరైనా అయ్యారా? ఈ బాకీ కార్డు లోకల్ బాడీ ఎన్నికల్లో బ్రహ్మాస్త్రం. ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుంది అని హరీశ్‌రావు తెలిపారు. యూరియా బస్తాలు ఇచ్చే తెలివి లేదు కానీ ఊరుకో మద్యం దుకాణం పెడతాడట. బ్రూవర్లు పెడతాడట. బెల్ట్ షాపులు పెడతారట. మొత్తానికి తాగుబోతుల తెలంగాణ చేస్తా అంటున్నడు రేవంత్ రెడ్డి. తులం బంగారం ఏమైంది రేవంత్ రెడ్డి? కనీసం కల్యాణ లక్ష్మి చెక్కుల పైసలు ఇస్తలేవు. విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు అన్నారు..

## నగరంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం : సజ్జనార్

- సైబర్ నేరలాల్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన
- ప్రముఖులు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయవద్దని సూచన
- నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్న సజ్జనార్

తొవ్వ ,డెస్క్ సెప్టెంబర్ 30:

సైబర్ నేరాలపై అవగాహన, అప్రమత్తత కొరవడటంతో చాలామంది నష్టపోతున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ అన్నారు. నగర నూతన సీపీగా ఆయన ఈరోజు బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, హైదరాబాద్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని ఆయన అన్నారు. నగరంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటని, కానీ ఇక్కడ మనం డ్రగ్స్ సమస్యను ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ అన్నారు. ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళతామని ఆయన అన్నారు. అవసరమైతే మరింత సిబ్బందిని కేటాయించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో సైబర్ నేరాలను అరికట్టేందుకు అనేక చర్యలు చేపట్టామని ఆయన అన్నారు. నేరగాళ్లు ఎక్కువగా వృద్ధులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలంతా అవగాహన పెంచుకోవాలని అన్నారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల పేరుతో వచ్చే కాల్స్‌పై జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల యువత బాగా చెడిపోతోందని, అలాంటి వాటిని ప్రోత్సహించవద్దని ప్రముఖులను కోరారు. డిజిటల్ అరెస్టుల పేరుతో వచ్చే



కాల్స్‌ను విశ్వసించవద్దని ఆయన అన్నారు. అలాగే అరుదైన వ్యాధులకు ఔషధాలు అని చెప్పే వారిని కూడా నమ్మవద్దని హితవు పలికారు. ఆన్‌లైన్ మోసాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. కల్తీ ఆహారంపై ప్రత్యేక దృష్టి పెడతామని సజ్జనార్ వెల్లడిరచారు. ఇందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.మార్కెట్ ఇంటెలిజెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేసి కల్తీ నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ తెలిపారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని ఆయన అన్నారు. ట్రాఫిక్ సమస్యను తగ్గించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ సమస్య వల్ల సమయం వృథా కావడంతో పాటు ఆరోగ్యం కూడా పాడవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులు, మహిళలపై అఘాయిత్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## దుర్గా మండపాల్లో పూజలు చేసిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: దుర్గా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారంనాడు ఢిల్లీలోని సీఆర్ పార్క్ వద్దనున్న కాలి బరి ఆలయ దుర్గా పూజా మండపాన్ని సందర్శించారు. అష్టమి సందర్భంగా అమ్మవారిని దర్శించి పూజలు జరిపారు. అనంతరం మరో మండపాన్ని కూడా ఆయన దర్శించారు. ప్రధాని వెంట ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా పాల్గొన్నారు. ఢిల్లీలోని మినీ బెంగాల్‌గా చిత్త రంజన్ పార్క్ ప్రసిద్ధి చెందింది. బెంగాలీ సంప్రదాయ రీతిలో ఇక్కడ ఏటా ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు జరుగుతుంటాయి. భారీ మండపాలు, ఫుడ్ స్టాల్స్, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తుంటారు. నగరంలోని వేలాది మంది ఈ మండపాలను దర్శించి పూజల్లో పాల్గొంటారు. ఈ ఏడాది దుర్గా పూజ సెప్టెంబర్ 28న (షష్టి) ప్రారంభమైంది. అక్టోబర్ 2వ తేదీ విజయదశమితో ఈ వేడుకలు ముగుస్తాయి. ప్రధాని మోదీ రాక సందర్భంగా సీఆర్ పార్క్, గ్రేటర్ కైలాస్-2కు చేరుకునే రోడ్లపై వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధిస్తూ గ్రేటర్ కైలాస్-2 వెల్ఫేర్ అసోసియేషన్ అడ్వయిజరీ జారీచేసింది. మధ్యాహ్నం 3 గంటల నుంచి అర్ధరాత్రి వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయి. గురుద్వార రోడ్, బిపిన్ చంద్ర పాల్ మార్గ్‌తో రెండు ప్రాంతాలకు చెందిన అంతర్గత రోడ్లలో ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేశారు.

## ముఖ్యమంత్రిని కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ..


### రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్ బహూకరణ

తొవ్వ ,డెస్క్ సెప్టెంబర్ 30:



ఆసియా కప్ ఫైనల్‌లో రాణించిన తెలుగు యువ క్రికెటర్ తిలక్ వర్మ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా తిలక్ వర్మ... సీఎం రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్‌ను బహుమతిగా అందజేశారు. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి తిలక్ వర్మ ముఖ్యమంత్రిని కలిశారు. ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ విజయంలో తిలక్ వర్మ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, టూరిజం డిపార్టుమెంట్ ఎండీ క్రాంతి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల సరూర్ నగర్ మైదానంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన నేపథ్యంలో వారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ వేడుకలో అతిపెద్ద బతుకమ్మ, అతిపెద్ద జానపద నృత్యంగా సరూర్ నగర్ బతుకమ్మ వేడుక రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది.

## బిహార్ ఓటర్ల తుది జాబితా విడుదల చేసిన ఈసీ




పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను చేపట్టిన ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు మధ్యాహ్నం 3.00 గంటలకు ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. సవరించిన ఓటర్ల జాతాను ఈసీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. బిహార్‌లో 22 ఏళ్ల తర్వాత స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను ఈసీ చేపట్టడం విశేషం. ఓటర్ల తుది జాబితా ఆధారంగానే అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించనుంది. తుది జాబితా కాపీలను అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు పంపిస్తామని బీహార్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) తెలిపారు. వీరితో పాటు గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు కూడా ఈ జాబితాను షేర్ చేస్తామని చెప్పారు. బీహార్‌లో ఈసీ ఇటీవల చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చుట్టూ వివాదం తలెత్తింది. బీజేపీకి అనుకూలంగా ఓటర్ల జాబితాను ఎలక్షన్ కమిషన్ టాంపరింగ్ చేస్తోందని విపక్ష పార్టీల నుంచి తీవ్ర విమర్శలు ఎదురయ్యాయి. ఈ ప్రక్రియను నిలిపివేయాల్సిందిగా కోరుతూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. అయితే ఆ విజ్ఞప్తులను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చుతూ, తుది జాబితా ప్రచురించిన తర్వాత ఏవైనా అవకతవకలు జరిగినట్టు తేలితే మొత్తం ప్రక్రియనే ఆపేస్తామని హెచ్చరించింది. దీనిపై తదుపరి విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. కాగా, అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతను సమీక్షించేందుకు ఎన్నికల కమిషన్ టీమ్ ఈనెల 4,5 తేదీల్లో బిహార్‌లో పర్యటించనుంది. వచ్చే వారంలో ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. ఛాత్ పండుగ పూర్తయిన తర్వాత అక్టోబర్‌లో తొలి విడత ఎన్నిక జరగవచ్చని అంచనా వేస్తున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీ ఉప ఎన్నికలను పర్యవేక్షించేందుకు 470 మంది పరిశీలకులను ఈసీ ఇప్పటికే నియమించింది. 243 మంది సభ్యుల ప్రస్తుత బిహార్ అసెంబ్లీ గడువు నవంబర్ 22వ తేదీతో ముగియనుంది.

## కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు కీలక భేటీ

ఢిల్లీ: కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సమావేశంలో అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం ప్రాజెక్ట్‌పై చర్చించినట్లు సమాచారం. ఏపీలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అమిత్ షాకు చంద్రబాబు వివరించారు. సమారు 40 నిమిషాలపాటు సమావేశం కొనసాగింది. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో పునరుద్ధరిస్తున్నామని అమిత్‌షాకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. సీఎంతో పాటు భేటీకి కేంద్ర మంత్రుల రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐతో కలిసి నిర్వహించనున్న సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను వీరు ఆహ్వానం పలుకుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారా మన్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. పూర్వోదయ పథకం కింద ఏపీకి ఆర్థికసా యం కోరారు. పూర్వోదయ నిధులతో ఏపీలోని పలు ప్రాంతాల అభివృద్ధి కోసం.. ప్రణాళికలు రూపొందించినట్లు నిర్మలా సీతారా మన్‌కు చంద్రబాబు తెలిపారు. అనంతరం సీఐఐ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో జరిగిన సీఐఐ సదస్సులో చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రాడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నామని వివరించారు. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం.. పీ-4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం అవుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు.



# హిందూ ధర్మానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

**రాష్ట్రంలోని 5,600 ఆలయాలకు ఆర్థిక సాయం అందిస్తున్నామని వెల్లడి**

**600 మంది వేద విద్యార్థులకు నెలకు రూ.3 వేల ఉపకార వేతనం ఇస్తాం**

**మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం హిందూ ధర్మానికి, సంప్రదాయాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని 5,600 ఆలయాల్లో ధూప దీప నైవేద్యాల కోసం రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని విడుదల చేస్తున్నామని ఆయన ప్రకటించారు. నెల్లూరులో మీడియాతో మాట్లాడిన మంత్రి, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హిందూ ధర్మానికి సంబంధించిన హామీలను వేగంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మరిన్ని వివరాలు వెల్లడిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా 600 మంది వేద విద్యార్థులకు నెలకు రూ.3 వేల చొప్పున భృతి అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అర్చకులకు రూ.15 వేలు, దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేల చొప్పున భృతిని కల్పిస్తున్నామని వివరించారు. దేవాలయ ట్రస్ట్ బోర్డులలో నాయీబ్రాహ్మణులకు సభ్యులుగా అవకాశం కల్పించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించామని పేర్కొన్నారు. దేవాలయాల ఆస్తుల పరిరక్షణ తమ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని మంత్రి ఆనం ఉద్ఘాటించారు. ఇందుకోసం స్పెషల్ చీఫ్ సెక్రటరీ, డీజీపీలతో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో హిందూ సంప్రదాయాలను పూర్తిగా భ్రష్టు పట్టించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హిందూ ధర్మానికి సంబంధించి ఇచ్చిన హామీలలో ఇప్పటికే 98 శాతం పూర్తి చేసిందని ఆయన స్పష్టం చేశారు.

# శరన్నవరాత్రుల ప్రాశస్త్యం...



ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ నవమి వరకూ దేవీ నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయి. నవరాత్రులలో చివరి రోజు.. అంటే ఆశ్వయుజ శుక్లపక్ష నవమిని "మహర్నవమి" అంటారు. "దుర్గాష్టమి", "విజయదశమి" లాగే "మహర్నవమి" కూడా అమ్మవారికి విశేషమైన రోజు. మహర్నవమి నాడు అమ్మవారిని "అపరాజిత"గా పూజిస్తారు. మహిషాసురమర్దినిగా అలంకరించి ఆరాధిస్తారు. శరన్నవరాత్రులలో అత్యంత ప్రధానమైనది మహా నవమి. చివరి మూడు రోజులైనా అమ్మవారిని పూజించాలని దేవీ భాగవతంలో పేర్కొన బడిరది. జగజ్జనని ఆరాధన తొమ్మిది రోజులు చేయడం శ్రేష్ఠం కాగా, చేయలేని వారు సప్తమి నుండి మూడు రోజులు త్రిరాత్ర వ్రతమని పూజలు చేస్తారు. అది కూడా కుదరని పక్షంలో మహా నవమి రోజైనా తప్పక అమ్మవారిని పూజించాలి. దసరా పూజలకు ఇదే ప్రధానం. విజయ దశమి పూజ అనేది పున: పూజ, ఉద్వాసన మాత్రమే అని నిర్ణయ సింధువులో స్పష్టంగా తెలియ జేయబడినది. కాశ్మీర్, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్ మొదలైన ప్రదేశాల్లో మహర్నవమి రోజున "కన్యా పూజ" నిర్వహిస్తారు. నవరాత్రులను పురస్కరించుకుని తొమ్మిదిమంది కన్యా రూపాలు సంకేత పూర్వకంగా ప్రాతినిధ్యం వహిస్తుండగా ఆ శక్తి స్వరూపాలను ఆరాధిస్తారు. అమ్మవారికి అభిషేకం చేసి ముఖాన కుంకుమ దిద్ది, కొత్త బట్టలు సమర్పిస్తారు. ఇంకొన్ని ప్రాంతాల్లో మహర్నవమి నాడు సువాసిని పూజ, దంపతి పూజ జరుపు కుంటారు. ఇతర రాష్ట్రాల్లో దుర్గాష్టమి రోజున ఆయుధ పూజ చేయగా కేరళ రాష్ట్రంలో మాత్రం మహర్నవమి నాడు ఆయుధ పూజ చేసే సంప్రదాయం కొనసాగుతోంది. క్షత్రియులు, కార్మికులు, వాహనదారులు, కులవృత్తులవారు ఆయుధపూజను నిర్వహిస్తారు. నవరాత్రులు ముఖ్యంగా మహర్నవమి సందర్భంగా మైసూరు మహారాజా ప్యాలెస్ ను మహాద్భుతంగా అలంకరిస్తారు. అమ్మవారి దేవాలయాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈ మహర్నవమి రోజున దేవీ ఆలయాలు భక్తులరద్దీతో కిక్కిరిసి ఉంటాయి. విజయవాడ, కలకత్త, ఉజ్జయిని తదితర ప్రాంతాల్లో ఉన్న కనకదుర్గ ఆలయాలకు దేశం నలుమూలల నుండీ లక్షలాది మంది భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. సింహవాహనారూఢై, ఉగ్రరూపంతో, అష్టభుజాలతో పాశం, అంకుశం, త్రిశూలం మొదలైన ఆయుధాలను ధరించి దర్శనమిచ్చే మహాశక్తిని పూజిస్తే శత్రుభయం ఉండదని విశ్వాసం. అన్ని అవతారాలలోనూ ఆది పరాశక్తి దుష్ట రాక్షసులను సంహరించింది ఆశ్వయుజ శుద్ధ నవమి నాడే. భగీరథుడు గంగను భువి నుంచి దివికి తెచ్చింది కూడా ఈనాడే. ఈ రోజు మరొక విశేషం ఆయుధ పూజ. దుర్గాష్టమి, విజయదశమి లాగే 'మహర్నవమి' కూడా అమ్మవారికి విశేషమైన రోజు మహిషాసుర మర్దినిగా అలంకరించి ఆరాధిస్తారు. అమ్మ దుర్గాదేవి అనేకావతారాల్లో అపరాజితాదేవి దుర్మార్గులను ఓడిరచి సన్మార్గులకు సుఖజీవనాన్ని అందించే అవతారం అపరాజిత – అంటే ఏవరి చేతా ఓడిరచబడనిది అని అర్థం. సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధికే శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే... అంటూ అమ్మలగన్న అమ్మ మూల పుటమ్మ ను ఆరాధించిన వారికి, మహర్నమి నాడు అమ్మను స్తుతించినవారికి సకల వ్యాధుల బారినుండి కాపాడి సంపూర్ణ ఆరోగ్యాన్ని స్తుంది, అపమృత్యువును పోగొడుతుంది, పరిపుష్టికరమైన ఆహారాన్నిస్తుంది, సకలసంపదల నిస్తుంది.

# పైరసీ ముఠాల వెనుక బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకుల హస్తం

**భవిష్యత్తులో బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయబోమని హీరోల నిర్ణయం**

**రిలీజ్‌కు ముందే సర్వర్ల నుంచి హెచ్‌డీ ప్రింట్ల చోరీ**

**సైబర్ భద్రతను పెంచుతామని డిజిటల్ సంస్థల హామీ**

**భేటీకి హాజరైన చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, నాని, దిల్ రాజు**

**త్వరలోనే ఐబొమ్మ నిర్వాహకులను పట్టుకుంటామన్న పోలీసులు**



**తొవ్వ,డెస్క్ సెప్టెంబర్ 30:**
తెలుగు సినిమా పరిశ్రమను దశాబ్దాలుగా పట్టిపీడిస్తున్న పైరసీ భూతం వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరో తెలిసి సినీ ప్రముఖులు నివ్వెరపోయారు. తాము ప్రచారం చేస్తున్న బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులే పైరసీ ముఠాలకు నిధులు సమకూరుస్తున్నారనే చేదు నిజం వారిని తీవ్రమైన షాక్‌కు గురి చేసింది. ఈ విషయం తెలియడంతో, భవిష్యత్తులో బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన ఎలాంటి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనకూడదని టాలీవుడ్ ఏకగ్రీవంగా నిర్ణయించుకుంది. ఇటీవల భారీ పైరసీ ముఠాలను అరెస్ట్ చేసిన హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు, ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేసేందుకు మంగళవారం నగరంలో సినీ పరిశ్రమ పెద్దలతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అగ్ర హీరోలు చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, నాని, నాగచైతన్యతో పాటు ప్రముఖ నిర్మాత దిల్ రాజు, పలువురు దర్శకులు, డిజిటల్ మీడియా కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసులు ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పైరసీ ముఠాల పనితీరును వివరించారు. సినిమాలు థియేటర్లలోకి రాకముందే హెచ్‌డీ క్వాలిటీ ప్రింట్లు ఎలా బయటకు వస్తున్నాయో చూసి అందరూ ఆశ్చర్యపోయారు. డిజిటల్ మీడియా సంస్థల సర్వర్లలో ఉన్న బలహీనమైన సైబర్ భద్రతను ఆసరాగా చేసుకుని హ్యాకర్లు సినిమాలను దొంగిలిస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ హ్యాకర్లకు, పైరసీ ముఠాలకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు భారీగా డబ్బు చెల్లిస్తున్నారని ఆధారాలతో సహా వివరించారు. ఈ మొత్తం వ్యవహారం తెలుసుకున్న డిజిటల్ మీడియా కంపెనీలు తమ సైబర్ భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేసుకుంటామని, సర్వర్ల రక్షణ కోసం మరింత ఖర్చు చేస్తామని హామీ ఇచ్చాయి. తెలుగు సినిమా పరిశ్రమను కాపాడటానికి పోలీసులు చేస్తున్న కృషిని హాజరైన సినీ ప్రముఖులందరూ మనస్ఫూర్తిగా అభినందించారు. పైరసీ ముఠా గుట్టురట్టు చేసిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు త్వరలోనే ఓటీటీ పైరసీ కంటెంట్ సైట్ అయిన 'ఐబొమ్మ' నిర్వాహకులను పట్టుకుంటామని చెప్పారు. దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేసి, అధునాతన పరికరాలు వాడి పైరసీ ముఠాను పట్టుకున్నామని, త్వరలో 'ఐబొమ్మ' నిర్వాహకులను కూడా అరెస్ట్ చేస్తామని సీవీ ఆనంద్ వెల్లడిరచారు.

# మందుబాబులకు బ్యాడ్ న్యూస్

**అక్టోబర్ 2న వైన్‌షాప్‌లు బంద్..**

**తొవ్వ ,డెస్క్ సెప్టెంబర్ 30:**
ఈ సారి గాంధీ జయంతి, దసరా పండగ రెండు ఒకే తేదీన వచ్చాయి. దీంతో అక్టోబర్ 2న జీహెచ్ఎంసీ పరిధిలోని వధశాలలు, రిటైల్ మాంసం, బీఫ్ దుకాణాలను అన్ని మూసివేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీ చట్టం-1955లోని 533(బి) విభాగం ప్రకారం స్టాండిరగ్ కమిటీ ఈ నిర్ణయాన్ని తీసుకుంది. ఇందులో భాగంగానే అక్టోబర్ 2న నగరంలో మద్యం దుకాణాలు మూతబడనున్నాయి. అదే విధంగా అక్టోబర్ 2న గాంధీ జయంతి కారణంగా దేశవ్యాప్తంగా డ్రై డే అమల్లో ఉంటుంది. ఈ కారణంగా తెలంగాణలోనూ అన్ని మద్యం షాపులు, బార్‌లు, రెస్టారెంట్‌లు మూసివేయబడతాయి. ఈ నిబంధనలు కేవలం తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. గాంధీ జయంతి పవిత్రతను కాపాడాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా ఈ నిబంధనలు అమలు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి మద్యం విక్రయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# వరద మిగిల్చిన బురదను తొలగించిన హైడ్రా

**రహదారులు, కాలనీల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు**

**తొవ్వ,డెస్క్ సెప్టెంబర్ 30:**



భారీ వర్షాలకు మూసీ వరద నగరవాసులను ఆందోళనకు గురి చేసింది. మరీ ముఖ్యంగా మూసీ పరీవాహక నివాస ప్రాంతాలు ఖాళీ చేయాల్సి వచ్చింది. వర్షాలు తగ్గడంతో మూసీ నది ప్రవాహం తగ్గింది. కాని నీట మునిగిన కాలనీలో పెద్దయెత్తున చెత్త చెదారంతో పాటు బురద, మట్టి, ఇసుక పేరుకుపోయాయి. వాటిని తొలగించే పనిని హైడ్రా ఇతర విభాగాలతో కలసి హైడ్రా ముమ్మరం చేసింది. ఛాదర్‌ఘాట్, మూసారం బాగ్ వంతెనలకు చేరువలో ఉన్న రసూల్‌పురా, మూసానగర్, శంకర్ నగర్, పద్మావతినగర్, దోభీగల్లీతో పాటు పలు కాలనీల్లో బురదను హైడ్రా తొలగించింది. వరద ప్రవాహానికి కొట్టుకొచ్చిన చెత్తను తరలించింది. హైడ్రా డీఆర్ ఎఫ్‌తో పాటు మెట్ బృందాలు ఈ పనిని రెండు మూడు రోజులుగా కొనసాగించింది. చాలావరకు పనులుపూర్తయ్యాయని స్థానికులు చెబుతున్నారు. అలాగే వంతెనల వద్ద పేరుకుపోయిన చెత్తను కూడా హైడ్రా తొలగించింది. అలాగే బీఎన్ రెడ్డి నగర్, గాయత్రి నగర్ వరద కష్టాలను తొలగించడమే కాకుండా.. దెబ్బతిన్న రహదారులను కూడా మరమ్మతు చేసి ఇబ్బందులను హైడ్రా తొలగించింది. హయత్‌నగర్‌లోని కమర్షియల్ టాక్స్ కాలనీలో బతుకమ్మ ఉత్సవాలకోసం పూలు తెచ్చేందుకు వెళ్లి సెప్టిక్ ట్యాంకులో పడిపోయి మృతి చెందిన సూరకంటి అశోక్‌రెడ్డిని హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు బయటకు తీశాయి.

# తెలంగాణలో మళ్లీ రెండురోజులు భారీ వర్షాలు

**హెచ్చరించిన వాతావరణశాఖ..!**



**తొవ్వ ,డెస్క్ సెప్టెంబర్ 30:**
తెలంగాణలో మరికొద్దిరోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని అంచనా వేసింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉపరితల ఆవర్తనం మధ్య బంగాళాఖాతంలో ఉత్తర కోస్తాంధ్ర మీదుగా కొనసాగుతుందని.. సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల మధ్య విస్తరించి ఎత్తుకు వెళ్లే కొద్దీ దక్షిణ దిశ వైపునకు వంగి ఉందని పేర్కొంది. ఉత్తర అండమాన్‌లో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని.. అక్టోబర్ ఒకటిన బంగాళాఖాతం మధ్య ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. 2న పశ్చిమ వాయువ్య దిశగా కదిలి పశ్చిమ మధ్య, దానికి ఆనుకొని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని.. 3న పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని వాతావరణశాఖ వివరించింది. తెలంగాణలో మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల,నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట,మహబూబాబాద్,వరంగల్,హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. బుధవారం పెద్దపల్లి,భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరా బాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో వానలు పడే అవకాశం ఉందని పేర్కొంది. గురువారం రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తేలికపాటి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. శనివారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే ఛాన్స్ ఉందని వివరించింది.

# యూట్యూబర్ ఆత్మహత్య

**తొవ్వ,డెస్క్ సెప్టెంబర్ 30:**



**సంగారెడ్డి :** ఓ యూట్యూబర్ మంజీరా నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా చౌటాకూర్ మండలం శివంపేట బ్రిడ్జి వద్ద చోటు చేసుకుంది. యూట్యూబర్ ఆత్మహత్య చేసుకున్న దృశ్యాలు అక్కడున్న సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఓ యువకుడు శివంపేట బ్రిడ్జిపై మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు కారు ఆపాడు. అనంతరం కారులో నుంచి దిగి.. రెయిలింగ్‌పై నుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీరా నదిలోకి దూకి సూసైడ్ చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతుడిని జోగిపేట ఇందిరా నగర్ కాలనీకి చెందిన లోకేశ్‌గా పోలీసులు గుర్తించారు. ఏడాది క్రితం నుంచి క్లింకర అనే యూట్యూబ్ చానెల్‌ను లోకేశ్ నిర్వహిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. లోకేశ్ ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రసవత్తరంగా న్యూయార్క్ మేయర్ ఎన్నికలు..



**తొవ్వ,అంతర్జాలం. సెప్టెంబర్ 30:**
న్యూయార్క్ మేయర్ ఎన్నికల సమరం రసవత్తరంగా మారుతోంది. సిటీ మేయర్ ఎరిక్ ఆడమ్స్ ఆదివారం ఎన్నికల పోటీ నుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు. ఆయన విడుదల చేసిన వీడియోలో అవినీతి కేసులు, ప్రచార నిధులు నిలిపివేత వంటి పలు విషయాలను ప్రస్తావించారు. అవినీతి ఆరోపణల కారణంగా ప్రజలు తనను నమ్మడంలేదని ఎట్టకేలకు ఒప్పుకున్నారు. అయితే ఆ ఆరోపణలు తప్పని చెప్పుకొచ్చారు. మరోవైపు సోషలిస్టు, 33 ఏళ్ల జొహ్రాన్ మమ్దాని ప్రచారంలో దూసుకుపోతున్నారు. గత వారంలో సఫోల్క్ యూనివర్శిటీ నిర్వహించిన సర్వేలో మమ్దానికి 45% ఓటర్లు అనుకూలంగా ఉన్నారని, స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమోకు 25% మంది ఓటర్లు మాత్రమే అనుకూలంగా ఉన్నారని ప్రకటించింది. అయితే ఆడమ్స్ నిర్ణయం తనకు పెద్దగా ఆశ్చర్యం కలిగించలేదని, ఈ ఎన్నికలు ఆడమ్స్, క్యూమోల విఫల రాజకీయాలకు, ప్రజలకు మధ్య పోటీ అని మమ్దాని తెలిపారు. ఎన్ని కుట్రలు చేసినా ట్రంప్, ఆయన సహచర కోటీశ్వరులు ఈ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయలేరని, న్యూయార్క్ నగరంలో సమస్యలను పరిష్కరించడానికి స్పష్టమైన ప్రణాళిక రూపొందించి ప్రచారం చేస్తున్నానని ఆయన స్పష్టంచేశారు. మరోవైపు క్యూమో కూడా తన ప్రచార వేగాన్ని పెంచారు. ఆడమ్స్ నిర్ణయాన్ని ఆయన ప్రశంసించారు. నగరం మంచికోసం తీసుకున్న నిస్వార్థ నిర్ణయమన్నారు. కానీ మమ్దానీ గెలిస్తే న్యూయార్క్‌కు ప్రమాదమని హెచ్చరించారు. ఇప్పుడు మా ఇద్దరి మధ్యే ప్రదాన పోటీ అని చెప్పారు. అయితే ప్రస్తుత మేయర్ ఆడమ్స్ పదవీకాలం జనవరితో మగుస్తుంది. నవంబర్‌లో ఎన్నికలు జరగనున్నాయి. అధ్యక్షుడు ట్రంప్ పదేపదే మమ్దానిని విమర్శించిన సంగతి తెలిసిందే. అయితే మమ్దానికి నల్లజాతీయుల నుండి, ఆసియా ఓటర్లనుండి బలమైన మద్దతు ఉంది. సోషలిస్టు అనుకూల ప్రచారంతో, ఉద్యోగాలు, అద్దేలు, ఆర్థిక సమస్యల పరిష్కారం వంటి విషయాలతో యువ ఓటర్లను సైతం అకట్టుకోవడం ప్రత్యర్థుల శిబిరంలో కలకలం రేపుతుందని, న్యూయార్క్ వాసులు మమ్దానివైపే మొగ్గుచూపే అవకాశం కనిపిస్తుందని పలువురు విశ్లేషిస్తున్నారు

# ఇండోనేసియాలో కూలిన ఇస్లామిక్ పాఠశాల భవనం

## శిథిలాల కింద చిక్కుకున్న విద్యార్థులు



**తొవ్వ ,అంతర్జాలం. సెప్టెంబర్ 30:**
ఇండోనేషియాలో ఇస్లామిక్ పాఠశాల భవనం కూలింది. శిథిలాల కింద 65 మంది విద్యార్థులు చిక్కుకుపోయారని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఒక విద్యార్థి మృతి చెందారు. శిథిలాల కింద చిక్కుకున్న డజన్ల మంది విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. తూర్పు జావాలోని సిడోర్జ్ పట్టణంలోని అల్‌ఖోజిని ఇస్లామిక్ బోర్డింగ్ స్కూల్‌లో కొత్తగా నిర్మిస్తున్న భవనం కూలిపోయి అందులో ప్రార్థనలు చేస్తున్న విద్యార్థులపై పడిపోవడంతో ఈ ఘటన జరిగింది. దీంతో వెంటనే పోలీసులు, సైనికులు, రెస్క్యూ సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ముగ్గురు సజీవంగా ఉన్న విద్యార్థుల కోసం రెస్క్యూ ఆపరేషన్స్ కొనసాగుతున్నాయి. ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సహాయక సిబ్బంది తెలిపారు.కాగా, ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. నిర్మాణంలో ఉన్న భనవంలోకి మధ్యాహ్న ప్రార్థనల కోసం విద్యార్థులు వచ్చారని, ఆ సమయంలోనే అకస్మాత్తుగా ఆ భవనం కూలిపోయిందని ప్రావిన్షియల్ పోలీసు ప్రతినిధి జూల్స్ అబ్రహం అబాస్ట్ తెలిపారు. ఈ ఘటనలో ఒక విద్యార్థి మృతి చెందారు. 83 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. క్షతగాత్రుల్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని ఆయన అన్నారు.

ఈ ప్రమాదంలో మగపిల్లలకే గాయాల య్యాయి. ఆడపిల్లలు ఎక్కువమంది ఈ ప్రమాదంలో గాయాలపాలవ్వలేదు. ఎందుకంటే వారు.. వేరే భవనంలో మరొక విభాగంలో ప్రార్థనలు చేస్తుండడంతో వీరు ప్రమాదానికి గురవ్వలేదు. గాయపడిన విద్యార్థులకు నివాసితులు, టీచర్లు, నిర్వాహకులు సహాయం అందించారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. పాత ప్రార్థనా మందిరం మొదట్లో రెండు అంతస్తులు మాత్రమే ఉండేవి. ఇప్పుడు దానిపై నిర్మించే కొత్త నిర్మాణానికి అనుమతి లేదు. పాత భవన పునాదులు.. కొత్త నిర్మాణానికి సపోర్ట్ చేయలేదు. దీంతో భవనం కూలిపోయింది అని అబాస్ట్ తెలిపారు.

# బాలకృష్ణపై 300కు పైగా కేసులు పెట్టేందుకు సిద్ధమైన ఫ్యాన్స్

- **అసెంబ్లీలో బాలకృష్ణ వ్యాఖ్యలపై భగ్గుమన్న మెగా అభిమానులు**
- **రెండు రాష్ట్రాల్లో 300కి పైగా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదుకు నిర్ణయం**
- **విషయం తెలుసుకుని అభిమానులను వారించిన చిరంజీవి**
- **కేసులు పెట్టడం మన సంస్కృతి కాదంటూ ఫ్యాన్స్‌కు హితవు**
- **చిరంజీవి సూచనతో వెనక్కి తగ్గిన అభిమాన సంఘాలు**



**తొవ్వ ఏపీ న్యూస్ ,సెప్టెంబర్ 30:**
సీనియర్ నటులు చిరంజీవి, బాలకృష్ణ మధ్య తలెత్తిన వివాదం మరింత ముదరకుండా సద్దుమణిగింది. బాలకృష్ణపై కేసులు పెట్టేందుకు సిద్ధమైన అభిమానులను స్వయంగా మెగాస్టార్ చిరంజీవి వారించడంతో పెద్ద గొడవ సద్దుమణిగినట్లయింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇటీవల చేసిన కొన్ని వ్యాఖ్యలలో చిరంజీవి పేరును ప్రస్తావించడం వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయంటూ చిరంజీవి ఇప్పటికే ఓ ప్రకటన కూడా విడుదల చేశారు. ఈ పరిణామంతో ఆగ్రహానికి గురైన మెగా అభిమానులు బాలకృష్ణపై చట్టపరమైన చర్యలకు ఉపక్రమించారు. అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అభిమాన సంఘాల ప్రతినిధులు అత్యవసరంగా సమావేశమయ్యారు. బాలకృష్ణ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిరచిన వారు, రెండు రాష్ట్రాల్లోని 300కి పైగా పోలీస్ స్టేషన్లలో ఆయనపై ఫిర్యాదు చేయాలని ఈ సమావేశంలో తీర్మానించారు. దీనికి తొలి అడుగుగా హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే, ఈ విషయం చిరంజీవి దృష్టికి వెళ్ళింది. వెంటనే ఆయన అభిమాన సంఘాల నాయకులకు ఫోన్ చేసి, కేసుల నిర్ణయాన్ని విరమించుకోవాలని సూచించారు. "అలా కేసులు పెట్టడం మన సంస్కారం కాదు, ఆవేశంతో అలాంటి పనులు చేయకూడదు" అని వారికి నచ్చజెప్పారు. చిరంజీవి మాటతో అభిమానులు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. ఈ విషయాన్ని మీడియాకు వెల్లడిరచిన అభిమాన సంఘాల నాయకులు, "బాలకృష్ణ వ్యాఖ్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. మొదట కేసులు పెట్టాలని భావించినా, చిరంజీవి గారి సూచన మేరకు వెనక్కి తగ్గాం. ఆయన మాటకు మేం కట్టుబడి ఉంటాం. అయితే, భవిష్యత్తులో మా అన్నయ్యపై ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే మాత్రం సహించేది లేదు" అని స్పష్టం చేశారు. మొత్తం మీద, చిరంజీవి సమయోచితంగా జోక్యం చేసుకోవడంతో ఈ వివాదం సద్దుమణిగింది.

# అక్రమంగా మాదకద్రవ్యాల రవాణా

**అబ్దుల్లాపూర్ మెట్‌లో రూ. 6 కోట్ల గంజాయి పట్టివేత**

**గంజాయిని ఒడిశా నుంచి రాజస్థాన్‌కు తరలిస్తుండగా..**

**వ్యానులో సిమెంట్ బ్యాగుల చాటున గంజాయి**

**తొవ్వ,డెస్క్ సెప్టెంబర్ 30:**
హైదరాబాద్: మత్తుపదార్థాల నివారణకు ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టిన వాటిని పూర్తిగా.. అరికట్టలేకపోతోంది. దుండగులు ఎక్కడో ఓ చోట అక్రమంగా మాదకద్రవ్యాల రవాణా కొనసాగిస్తూ.. భావితరాల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్ అంధకారమవుతుంది. ప్రభుత్వం ఎన్ని అవగాహన కార్యక్రమాలు, చర్యలు తీసుకున్న మాదకద్రవ్యాల వ్యాపారం మాత్రం ఆగడం లేదు. ఈ నేపథ్యంలో మత్తు పదార్థాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ టీమ్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ఈగల్ టీమ్ పోలీసులు ఇతర అధికారుల సహకారంతో కలిసి ముమ్మరంగా తనిఖీలు చేస్తూ.. మాదకద్రవ్యాల రవాణాను చాల వరకు అడ్డుకున్నారని చెప్పవచ్చు. ఈ మేరకు ఈగల్ టీమ్ చేపట్టిన దాడుల్లో భారీ మొత్తంలో మత్తుపదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. కాగా, తాజాగా మరోసారి నగరంలో భారీగా గంజాయి పట్టిబడిరది. అబ్దుల్లాపూర్ మెట్‌లో భారీ మొత్తంలో గంజాయి పట్టుకున్నట్లు రాచకొండ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. అబ్దుల్లాపూర్ మెట్‌లో భారీగా గంజాయిను పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయిని ఒడిశా నుంచి రాజస్థాన్‌కు తరలిస్తుండగా అబ్దుల్లాపూర్ మెట్టు, కొత్తగూడ వద్ద తనిఖీ చేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. దుండగులు అతి తెలివితో.. వ్యానులో సిమెంట్ బ్యాగుల చాటున గంజాయి దాచినట్లు చెప్పారు. తనిఖీల్లో భాగంగా.. తనిఖీ చేయగా.. ఆ సిమెంట్ బ్యాగుల మధ్య 1210 కిలోల గంజాయిను గుర్తించినట్లు పేర్కొన్నారు. గంజాయి విలువ సుమారుగా రూ.6 కోట్లుగా ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని, పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడిరచారు.

# లక్ష మంది ఉద్యోగుల తక్షణ రాజీనామాకు నిర్ణయం




**తొవ్వ ,అంతర్జాలం, సెప్టెంబర్ 30:**
అమెరికాలో లక్ష మందికిపైగా ప్రభుత్వ ఉద్యోగులు బుధవారం రాజీనామా చేయనున్నారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వ రంగ ఉద్యోగాలలో భారీగా కోతలు విధించేందుకు చర్యలు ప్రారంభించారు. ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం, ఉద్యోగాల నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవాలనుకునే వారికి ట్రంప్ ప్రభుత్వం ప్రత్యేక రాజీనామా పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా లక్ష మందికిపైగా ఉద్యోగులు రాజీనామాకు సిద్ధమయ్యారు. మంగళవారం చివరి తేదీగా నిర్ధారించడంతో, అందరూ అదే రోజున తమ రాజీనామాలను సమర్పించనున్నారని భావిస్తున్నారు. ఒకవేళ ఉద్యోగులు స్వచ్ఛందంగా తప్పుకోకపోతే, పెద్ద ఎత్తున బలవంతపు తొలగింపుల ప్రణాళికను సిద్ధం చేయాలని ఫెడరల్ ఏజెన్సీలకు వైట్‌హౌస్ ఆదేశాలు జారీ చేసింది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రభుత్వ రంగంలో ఇదే అత్యంత భారీ స్థాయి ఉద్యోగ నిష్క్రమణగా గుర్తింపు పొందుతోంది. రాజీనామా చేసిన ఉద్యోగులకు ప్రభుత్వం ఎనిమిది నెలలపాటు అడ్మినిస్ట్రేటివ్ లీవ్ మంజూరు చేస్తుంది. ఈ కాలంలో వారికి జీతాలు, ఇతర ప్రయోజనాలు కూడా అందిస్తారు. ఈ పథకాన్ని అమలు చేయడానికే ప్రభుత్వం సుమారు 14.8 బిలియన్ డాలర్లు ఖర్చు చేయనుంది. అయితే దీర్ఘకాలికంగా చూస్తే, ఉద్యోగాల తగ్గింపుతో ప్రతి సంవత్సరం సుమారు 28 బిలియన్ డాలర్ల ఆదా సాధ్యమవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# బిష్ణోయ్ ముఠాను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన కెనడా



**తొవ్వ,అంతర్జాలం . సెప్టెంబర్ 30:**
లారెన్స్ బిష్ణోయ్ ముఠాను కెనడా ప్రభుత్వం సోమవారం ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. ఈ ముఠా కెనడాలో హత్యలకు, అనేక బెదిరింపులకు పాల్పడిరదని ఫెడరల్ ప్రజా భద్రతా మంత్రి గ్యారీ ఆనందసంగరీ మీడియాకు తెలిపారు..వీరిని ఉగ్రవాద జాబితాలోకి చేర్చడంతో నేరాలను కట్టడిచేయవచ్చునని, వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వానికి వీలుపడుతుందని ఆయన తెలిపారు. భారతదేశానికి చెందిన 32 ఏళ్ల లారెన్స్ బిష్ణోయ్ పై అనేక నేరారోపణలున్నాయి. 2014వ సంవత్సరం నుండి జైలులో ఉన్న బిష్ణోయ్ అక్కడినుండే తన ముఠాను నడిపిస్తున్నాడు. పంజాబ్, హర్యానాలతో పాటు కెనడాలోని డయాస్పోరా కమ్యూనిటీలున్న ప్రాంతాల్లో ఈ ముఠా నేరాలు చేస్తుంది. అయితే పంజాబ్ సింగర్ సిద్ధూ మూసేవాలా హత్య, కృష్ణ జింకల వేట విషయంలో పదే పదే షారూక్ ఖాన్‌ను బెదిరించిన విషయం తెలిసిందే.. కెనడాలో ఫైర్ బాంబింగ్, కాల్పులు ఘటనల్లో ఈ ముఠా ప్రమేయం ఉందని, ప్రముఖుల నుండి బలవంతంగా డబ్బులు వసూలు చేయడం, మాదక ద్రవ్యాలు, ఆయుధాలు ఆక్రమ రవాణా చేస్తుందని ఆర్‌సిఎంపి అసిస్టెంట్ కమిషనర్ బ్రిగిట్టే గౌవిన్ తెలిపారు. ప్రతిపక్షాలు, కెనడియన్ ప్రావిన్స్‌ల ఒత్తిడితో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని కెనడా మీడియా తెలిపింది.

## తమిళనాడు పోలీసులు ఏపీ యువతిపై అత్యాచారం



**తొవ్వ హైదరాబాద్ :**
తమిళనాడు రాష్ట్రంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. తిరువన్నమల్కె(అరుణాచలం)లో ఏపీకి చెందిన ఓ 18 ఏండ్ల యువతిపై తమిళ పోలీసులు కామంతో చెలరేగిపోయారు. తన సోదరి ముందే నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి.. అత్యాచారం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఎంథాల్ పాస్ వద్ద నిన్న రాత్రి టమాటా లోడ్‌తో వెళున్న ఓ గూడ్స్ వాహనాన్ని ఇద్దరు కానిస్టేబుల్స్ ఆపి తనిఖీలు చేశారు. తనిఖీల సందర్భంగా ఆ వాహ నంలో ఉన్న యువతిపై పోలీసులు కన్నేశారు. అనుమానం ఉందంటూ దబాయిస్తూ.. ఆ యువతిని కొట్టి కిందకు దింపారు. తన సోదరి ముందే.. ఆమెను పక్కనే ఉన్న పంట పొలాల్లోకి బలవంతంగా లాక్కెళ్లారు ఇద్దరు కానిస్టేబుల్స్ సుందర్, సురేశ్ రాజ్. అనంతరంపై ఆమెపై విరుచుకు పడ్డారు. బాధితురాలి గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు అప్రమత్తమ య్యారు. స్థానికులు అక్కడికి వచ్చేలోపు పోలీసులు పరారీ అయ్యారు. బాధిత యువతిని అంబులెన్స్‌లో తిరువన్నమల్కె ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై అప్రమత్తమైన పోలీసులు.. బాధితురాలిని ఆస్పత్రిలో విచారిం చారు. ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేశారు. అయితే తన సోదరితో కలిసి అరుణాచలం దైవదర్శనానికి వచ్చినట్లు ఆమె పేర్కొంది. అత్యాచారానికి పాల్పడిన ఇద్దరు కానిస్టేబుళ్ల ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# లడఖ్‌లో ప్రభుత్వ వైఫల్యం



**తొవ్వ,అంతర్జాలం .సెప్టెంబర్ 29:**
శ్రీనగర్ : లడఖ్‌లో పరిస్థితిని చక్కదిద్దడంలో ప్రభుత్వం విఫలమైందని సిపిఎం నాయకులు, ఎమ్మెల్యే ఎంవై తరిగామి విమర్శించారు. లడఖ్‌లో జరిగిన పరిణామాలను దురదృష్టకరమైనవిగా ఆయన పేర్కొంటూ ఆంక్షలు, అరెస్టులు వంటి ప్రభుత్వ చర్యలు సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. '2019 ఆగస్ట్ 5వ తేదీన ప్రభుత్వం పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని తీసుకురావడంతో కథ మొదల్కెంది. లడఖ్, జమ్ముకాశ్మీర్‌లో ప్రస్తుత పరిస్థితికి ఆ చట్టమే కారణం. పునర్వ్యవస్థీకరణ పేరుతో జరిగిన ఆటంకం కారణంగా మా భవిష్యత్తును కలసికట్టుగా నిర్ణయించుకోలేక పోతున్నాము.మా వ్యవహారాలను చక్కదిద్దుకోలేక పోతున్నాము' అని ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు. 'భారతదేశ గొప్పదనం ప్రభుత్వంలో కానీ, సైన్యంలో కానీ ఉండదు. అది భిన్నత్వంలో ఏకత్వంలోనే ఉంటుంది. వేర్వేరు భాషలు, మతాలు, సంస్కృతులు కలిగిన మన సమూహాలు కలిసికట్టుగా జీవించాలని నిర్ణయించుకున్నాయి. అయితే ప్రభుత్వం రాష్ట్రానికి మాత్రమే కాకుండా యావత్ దేశానికీ నష్టం కలిగించింది' అని తరిగామి చెప్పారు.

లడఖ్ ప్రజలకు అపారమైన భూ సంపద ఉన్నదని, అయితే తక్కువ జనాభా, పరిమిత వనరులు ఉండడంతో వారు గుర్తింపును కోరుకుంటున్నారని తెలిపారు. లాభాల కోసం కన్నేసిన బడా కార్పొరేట్ పెట్టుబడిదారుల నుంచి తమ భూములను కాపాడుకోవాలని వారు భావిస్తున్నారని అన్నారు. పునర్వ్యవస్థీకరణ బిల్లు జమ్మూ కాశ్మీర్‌కు శాసనస భను ఇచ్చిందని, అయితే లడఖ్‌కు అలాంటిది ఏదీ లేదని పేర్కొన్నారు. జమ్ము, కాశ్మీర్, లడఖ్ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తమ భాగస్వామ్యం ఉండాలని లడఖ్ ప్రజలు కోరుకుంటూనే ఉన్నారని తరిగామి చెప్పారు.

# కుల వివక్షకు వ్యతిరేకంగా పాఠాలను చేర్చండి



**తొవ్వ ,అంతర్జాలం సెప్టెంబర్ 30:**
అలహాబాద్ : కుల వివక్షకు వ్యతిరేకంగా పాఠశాల పుస్తకాల్లో పాఠాలను చేర్చాలని జాతీయ పాఠ్యపుస్తకాల తయారీ సంస్థ ఎన్‌సిఇఆర్‌టిని అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది. ఈ నెల 16న జస్టిస్ వినోద్ దివాకర్ నేతృత్వంలోని ధర్మాసనం ఇచ్చిన ఉత్తర్వుల్లో కులం, సామాజిక అసమానతలపై విద్యార్థులకు సున్నితంగా బోధించే పాఠ్య పుస్తకాల కంటెంట్ అవసరాన్ని ప్రస్తావించింది. ఈ ఉత్తర్వుల వివరాల్లోకి వెళితే..హర్యానా నుంచి ఉత్తరప్రదేశ్ మీదుగా బీహార్‌కు మద్యం అక్రమ రవాణా కేసులో క్రిమినల్ చర్యలను రద్దు చేయాలని కోరుతూ దాఖల్కెన పిటిషన్‌ను హైకోర్టు విచారిస్తోంది. ఈ కేసులో నిందితుల కులాలను ప్రస్తావిస్తూ ఎఫ్‌ఐఆర్‌ను పోలీసులు నమోదు చేశారు. కులాన్ని ప్రస్తావించకుండా ఉండాలని హైకోర్టు పోలీసుల్ని ఆదేశించింది. కుల ఆధారిత అసమానతలను అధిగమించడానికి ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను ప్రస్తావించింది. 'కుల వివక్షతకు సంబంధించిన బహిరంగ చర్యలనే చట్టం శిక్షించగలదు. కానీ సంస్థలు, పాఠశాలలు, కార్యాలయాలు, గ్రామాల్లో ఇప్పటికీ ప్రబలంగా ఉన్న సూక్ష్మమైన వివక్షలను పరిష్కరించడానికి చట్టం పెద్దగా ఉపయోగపడదు. పరిశుభ్రత, లింగ సమానత్వం వంటి అంశాల మాదిరిగా కుల వివక్షపై దేశవ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం లేదు' అని హైకోర్టు తన ఉత్వర్వుల్లో పేర్కొంది. 'పాఠశాల సిలబస్‌లో కూడా కులవివక్షకు వ్యతిరేకంగా ప్రత్యేకంగా అంకితమైన పాఠ్య ప్రణాళిక లేదు. కుల వివక్షను అంతంచేయడానికి ప్రభుత్వ చట్టాలతోపాటు స్థిరమైన కార్యక్రమాలు అవసరం. సామాజిక సామరస్యం, కుల సమానత్వాన్ని ప్రోత్సహించే జాతీయ ప్రచారం అవసరం. పాఠశాల విద్యార్థులకు సమానత్వం, గౌరవం, కుల పక్షపాతం వలన కలిగే ప్రమాదాల గురించి బోధించాలి' అని హైకోర్టు తెలిపింది. దాదాపు అన్ని తరగతులకు ఎన్‌సిఇఆర్‌టి నూతన పాఠ్యపుస్తకాలను సిద్ధం చేస్తున్న సమయంలో హైకోర్టు ఆదేశాలు రావడం విశేషం. అలహాబాద్ హైకోర్టు ఆదేశాలను పలువురు విద్యావేత్తలు సమర్థిస్తున్నారు. ఢిల్లీ యూనివర్శిటీ పరిధిలోని ఒక కళాశాల అధ్యాపకుడు, ఫోరం ఆఫ్ అకడమిక్స్ ఫర్ సోషల్ జస్టిస్ చైర్మన్ హన్సరాజ్ సుమన్ మాట్లాడుతూ ఎన్‌సిఇఆర్‌టి ఇప్పటికే కుల వ్యవస్థకు వ్యతిరేకంగా తగినన్ని విషయాలను చేర్చి ఉండాల్సి ఉందని అన్నారు. కులాన్ని సమర్థించే బదులుగా అంబేద్కర్, జ్యోతిబా ఫూలే, పెరియార్‌ల జీవితం, వారసత్వం, వారి పోరాటాల గురించి మెటీరియల్ ఇవ్వాలని అన్నారు. అంబేద్కర్ పాఠశాల జీవితంలో కుల వివక్షను ఎలా ఎదుర్కొన్నారో విద్యార్థులు తెలుసుకోవాలని చెప్పారు

# కరూర్ తొక్కిసలాట ఘటన

## టీవీకే జిల్లా సెక్రటరీ అరెస్ట్

**తొవ్వ,అంతర్జాలం.సెప్టెంబర్ 29:**
చెన్నై : కరూర్‌లో తమిళగ వెట్రికళగం అధ్యక్షుడు, సినీ నటుడు విజయ్ ప్రచారం తొక్కిసలాట ఘటనలో తొలి అరెస్ట్ జరిగింది. టీవీకే జిల్లా సెక్రటరీ మతియర%ఖ%గన్‌ని పోలీసులు అరెస్టు చేశారు. మిగిలిన నేతల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, విజయ్ ప్రచారం తొక్కిసలాట ఘటనలో మృతుల సంఖ్య 41కి చేరింది. కరూర్ ఘటన గురించి రిటైర్డ్ జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏక సభ్య కమిషన్ విచారణను వేగవంతం చేసింది. రెండోరోజూ ఆమె ఘటనా స్థలిని పరిశీలించారు. ఆ పరిసర వాసులతో మాట్లాడారు. అలాగే ఐదుగురు మరణించిన ఏలురు పుదురు, ఒకే కుటుంబంలో ముగ్గురు మరణించిన విశ్వనాథపురి గ్రామానికి వెళ్లి అక్కడి బాధితులతో మాట్లాడారు. మరణించిన 41 మంది కుటుంబాలను కలిసి వారివద్ద వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ కమిషన్ విచారణ ఓ వైపు జరుగుతుంటే, మరోవైపు పోలీసులు నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్ బయటకు వచ్చింది. ఈ కేసు విచారణ అధికారిగా ఇది వరకు నియమితుల్కెన డీఎస్పీ సెల్వరాజ్‌ను తప్పించారు. ఆయన స్థానంలో ఏడీఎస్పీ ప్రేమానంద్‌ను సోమవారం రంగంలోకి దించారు. ఘటనా స్థలంలో భద్రతా విధులలో ఉన్న మణివణ్ణన్ అనే ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరూర్



టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. టీవీకే కరూర్ జిల్లా కార్యదర్శి మదిఅళగన్, రాష్ట్ర కార్యదర్శి భుస్సీ ఆనంద్, సంయుక్త కార్యదర్శి నిర్మల్‌కుమార్‌తో పాటూ ఇతరులు అంటూ మొత్తం నలుగురిపై ఐదు సెక్షన్లతో కేసు నమోదు చేశారు. అలాగే తనపై దాడి చేశారంటూ అంబులెన్స్ డ్రైవర్ ఈశ్వర్ ఇచ్చిన ఫిర్యాదుతో 10 మంది గుర్తు తెలియని టీవీకే వర్గాలపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, ఐదు సెక్షన్లతో నమోద్కెన కేసుకు సంబంధించిన ఎఫ్‌ఐఆర్‌లో సమగ్ర వివరాలను పొందుపరిచారు.

# ట్రూత్ సోషల్ వేదికగా సంచలన పోస్ట్ చేసిన అమెరికా అధ్యక్షుడు



**తొవ్వ ,అంతర్జాలం .సెప్టెంబర్ 30:**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ సినీ పరిశ్రమను కుదిపేసే సంచలన నిర్ణయాన్ని ప్రకటించారు. అమెరికా వెలుపల నిర్మించిన ఏ సినిమాపైన్కెనా సరే 100 శాతం సుంకం విధిస్తున్నట్లు సోమవారం వెల్లడించారు.తన సోషల్ మీడియా వేదికైన 'ట్రూత్ సోషల్' ద్వారా ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ నిర్ణయం హాలీవుడ్‌తో పాటు అంతర్జాతీయ చిత్ర రంగంలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది.ఈ సందర్భంగా ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "మన సినిమా నిర్మాణ వ్యాపారాన్ని ఇతర దేశాలు దొంగిలించాయి. పసిపిల్లల నుంచి మిఠాయిని దొంగిలించినంత సులువుగా దీన్ని చేసేశాయి. ముఖ్యంగా బలహీనమైన, అసమర్థుడ్కెన గవర్నర్ పాలనలో ఉన్న కాలిఫోర్నియా రాష్ట్రం దీనివల్ల తీవ్రంగా నష్టపోయింది. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ఈ సమస్యకు ముగింపు పలికేందుకే, అమెరికా బయట చిత్రీకరణ జరుపుకునే అన్ని సినిమాలపై 100 శాతం సుంకం విధిస్తున్నాను" అని ఆయన తన పోస్టులో స్పష్టం చేశారు.విదేశీ చిత్రాలపై ట్రంప్ కఠిన వైఖరి తీసుకోవడం ఇదేమీ కొత్త కాదు. గత మే నెలలో కూడా ఆయన ఇలాంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేశారు. విదేశీ సినిమా నిర్మాణాలు అమెరికా జాతీయ భద్రతకు పెను ముప్పుగా పరిణమించాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ ప్రొడక్షన్లు అమెరికన్ ఫిల్మ్ మేకర్లను తమ దేశాలకు ఆకర్షిస్తూ, ఇక్కడి చిత్రాల్లోకి తమ భావజాలాన్ని, ప్రచారాన్ని చొప్పిస్తున్నాయని ఆయన గతంలో ఆరోపించారు. ఇప్పుడు ఏకంగా 100 శాతం సుంకం విధిస్తున్నట్లు చేసిన ప్రకటనతో ఈ విషయంపై తన వైఖరిని మరింత కఠినతరం చేశారు. ఈ నిర్ణయం అమలులోకి వస్తే, అమెరికాలో విదేశీ చిత్రాల విడుదల, పంపిణీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది

# ఉద్దేశపూర్వకంగానే విజయ్ ఆలస్యంగా వచ్చారు



**తొవ్వ,అంతర్జాలం.సెప్టెంబర్ 30:**
తిరుచ్చి : కరూర్ లో శనివారం జరిగిన ర్యాలీకి టివికె వ్యవస్థాపకుడు, హీరో విజయ్ ఉద్దేశపూర్వకంగానే ఆలస్యంగా వచ్చారని ఎఫ్ఆర్ అభియోగాలు మోపారు. శనివారం కరూర్ లో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఆ పట్టణ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ర్యాలీ నిర్వాహకులు ఉద్దేశపూర్వకంగా ప్లాన్ చేసి విజయ్ రాకను ఆలస్యం చేశారని ఎఫ్ఎఆర్ ఆరోపించింది. నీరు, ఇతర సౌకర్యాలు లేకుండా ప్రజలు గంటల తరబడి వేచి ఉన్నారని, ఉక్కబోత, రద్దీ కారణంగా అలసిపోయారని, దీని ఫలితంగా తొక్కిసలాట జరిగి అనేక మంది మరణించారని ఎఫ్ఎఆర్ పేర్కొంది. కరూర్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి.మణివన్నన్ సుమోటోగా ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. టివికె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంద్, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సిటిఆర్ నిర్మల్ కుమార్, పార్టీ జిల్లా కార్యదర్శి మతిమర%ఖ%గన్లను నిందితులుగా పేర్కొంది. ఎఫ్ఆర్ ప్రకారం.. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు కరూర్కు విజయ్ వస్తారనే సమాచారంతో ఉదయం 10 గంటల నుంచే ప్రజలు భారీ సంఖ్యలో గుమిగూడారు. బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ కోసం 500 మంది పోలీసులు, హెూమ్ గార్డులను నియమించారు. విజయ్ సమావేశానికి పోలీసులు మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 10 గంటల వరకూ మాత్రమే అనుమతి ఇచ్చినప్పటికీ.. నిర్వాహకులు ఉద్దేశపూర్వకంగా ప్రణాళిక వేసుకుని, తమ రాజకీయ బలాన్ని ప్రదర్శించే ఉద్దేశంతో విజయ్ రాకను నాలుగు గంటలు ఆలస్యం చేశారని ఎఫ్ఎఆర్ తెలిపింది. పోలీసు అధికారులు ఎన్నిసార్లు హెచ్చరించినా నిర్వాహకులు పట్టించుకోలేదని ఎఫ్ఎఆర్ ఆరోపించింది.

# ప్రాథమిక హక్కులను హరించొద్దు



**తొవ్వ ,అంతర్జాలం .సెప్టెంబర్ 30:**
తిరువనంతపురం : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ద్వారా ప్రజల ప్రాథమిక హక్కులను హరించే చర్యలను ఎన్నికల సంఘం మానుకోవాలని, ఓటర్ల జాబితాను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నవీకరించాలని కేరళ అసెంబ్లీ ఏకగ్రీవంగా డిమాండ్ చేసింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ సోమవారం ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి పాలక ఎల్‌డిఎఫ్, ప్రతిపక్ష యుడిఎఫ్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. ఇసిఐ ఎస్ఐఆర్ చేపడుతున్న సమయం, 2002 జాబితాను ఆధారంగా వినియోగించాలనే నిర్ణయం, ఓటర్ల కోసం నిర్దేశించిన అర్హత షరతులపై అసెంబ్లీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మైనారిటీ కమ్యూనిటీలు, మహిళలు, పేద కుటుంబాలు, ఎస్‌సి, ఎస్‌టి తెగలు, విదేశీ ఓటర్ల హక్కును ఎస్ఐఆర్ నిరాకరించవచ్చునని తీర్మానంలో పేర్కొంది. కేరళలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని, 2026లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, ఈ సమయంలో ఎస్ఐఆర్ చేపట్టాలనే ఇసిఐ ఎత్తుగడ దురుద్దేశంతో కూడుకున్నదని విమర్శించిం ది. 2002లో రాష్ట్రంలో చివరిసారిగా ఎస్ఐఆర్ నిర్వ హించినప్పుడు రూపొందించిన ఓటర్ల జాబితాలను ప్రస్తుత ఎస్ఐఆర్‌కు ఆధారపత్రంగా వినియోగించా లనే ప్రణాళిక అశాస్త్రీయమైనదని పేర్కొంది.

## దేశం విడిచి ఎక్కడకూ పారిపోనని ఓలీ స్పష్టీకరణ

**తొవ్వ ,అంతర్జాలం .సెప్టెంబర్ 30:**



దేశం విడిచి ఎక్కడకీ పారిపోనని నేపాల్ మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ స్పష్టం చేశారు. ఇటీవల జెన్ జెడ్ ఆందోళనల నేపథ్యంలో ఆయన దేశం వీడి వెళ్ళనున్నట్లు ప్రచారం జరగడంతో ఆయన స్పందించారు. ఎటువంటి ఆధారం లేని ఈ ప్రభుత్వానికి దేశాన్ని అప్పగించి తాను పారిపోతానని ఎలా అనుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం తన భద్రతను, అధికారిక హక్కులను రద్దు చేయడానికి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఎవరికీ భయపడేది లేదని, దేశంలోనే ఉండి రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. దేశంలో శాంతిభద్రతలు, రాజ్యాంగ పరిపాలనకు ఎటువంటి చట్టబద్ధత లేదని ఆయన విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల తీర్పుతో కాకుండా విధ్వంస శక్తుల ద్వారా అధికారంలోకి వచ్చిందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికీ తనకు బెదిరింపు సందేశాలు వస్తున్నాయని అన్నారు.నిరస నకారులు తన నివాసాన్ని ధ్వంసం చేయడంతో ప్రస్తుతం గుండు ప్రాంతంలోని అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు సహా పలువురి పాస్‌పోర్టులను నిలిపివేయాలని తన నేతృత్వంలోని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు వస్తున్న వార్తలు అవాస్తవాలని ఆయన స్పష్టం చేశారు



# కాంతార హీరోయిన్ రుక్మిణి వసంత్ అడ్వెంచరస్ సర్ఫింగ్.. ఎక్కడికెళ్లిందో మరి..!



కొన్ని రోజులుగా కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా స్థాయిలో మార్మోగిపోతున్న పేరు రుక్మిణి వసంత్ దీనిక్కారణం ఈ బెంగళూరు భామ నటిస్తోన్న కాంతార చాప్టర్ 1. అక్టోబర్ 2న ఈ చిత్రం వరల్డ్‌వైడ్‌గా కన్నడ, తెలుగుతోపాటు పలు ప్రధాన భారతీయ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవలే విడుదల చేసిన కాంతార ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వస్తుండగా.. ఇందులో రుక్మిణి వసంత్ కనకవతి పాత్రలో కనిపించబోతున్నట్టు తెలియజేశారు మేకర్స్. కాగా ఇన్ని రోజులుగా షూటింగ్ కమిట్‌మెంట్స్, ప్రమోషన్స్‌తో బిజీబిజీగా గడిపిన రుక్మిణి వసంత్ కాంతార చాప్టర్ 1 విడుదలకు ముందు కాస్త రిలాక్సింగ్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. బ్లాక్ సూట్ స్పోర్ట్స్ వేర్‌లో సముద్రతీరనా సర్ఫింగ్ చేసింది. సముద్ర అలలు సాగర తీరానికి ఉధృతంగా కొట్టుకువస్తున్నా ఏ మాత్రం భయపడకుండా స్నగ్ డైవింగ్ సూట్‌లో అడ్వెంచరస్ రైడ్ చేసి ఔరా అనిపిస్తోంది. సర్ఫ్‌బోర్డుపై ప్రొఫెషనల్ అథ్లెట్‌లా చాలా కాన్ఫిడెంట్‌గా రైడ్ చేసింది. ఫ్యామిలీతో కలిసి బీచ్ తీరాన సరదాగా షికారు చేసింది. రుక్మిణి వసంత్ నటించిన కన్నడ చిత్రం సెప్టెంబర్ 28తో రెండేళ్లు పూర్తి చేసుకుంది. ఇదే విషయాన్ని క్యాప్షన్‌గా పెట్టింది రుక్మిణి వసంత్. ఇంతకీ ఈ భామ ఎక్కడికెళ్లిందనేది తెలియాల్సి ఉండగా.. ఈ వెకేషన్ స్టిల్స్ మాత్రం నెట్టింటిని షేక్ చేస్తున్నాయి.

## హీటు పెంచిన పూనమ్ కౌర్ తాజా ట్వీట్ ..

# బాలయ్యపై పొగడ్తలు, మెగా ఫ్యాన్స్ ఫైర్!

సినిమాల కంటే సోషల్ మీడియా వ్యాఖ్యలతో ఎక్కువగా హాట్ టాపిక్ అవుతూ ఉన్న నటి పూనమ్ కౌర్. తాజాగా మరోసారి వివాదాస్పద ట్వీట్‌తో వార్తల్లోకి ఎక్కింది. ఇటీవలే ఓజీ సినిమాను ప్రశంసించిన ప్రముఖులపై ఘాటు వ్యాఖ్యలు చేసిన ఆమె, ఇప్పుడు నందమూరి బాలకృష్ణ పై ప్రశంసలు కురిపించడంతో కొత్తగా మెగా %జం% నందమూరి అభిమానుల మధ్య చర్చకి బీజం పడింది. పూనమ్ కౌర్..2024, సెప్టెంబర్ 1న ఓ ట్వీట్ చేస్తూ%౫% అందులో 'బాలయ్య పెద్ద వృక్షం లాంటి వారు. అది అన్ని సీజన్లలోనూ మనుషులకి, జంతువులకు నీడనిస్తుంటుంది. ఆదిత్య 369 నుంచి భగవంత్ కేసరి వరకు ఆయన చిన్న పిల్లాడిలా ఉత్సాహంగానే ఉన్నారు. అది ఆయనకు దేవుడు, తండ్రి ఎన్టీఆర్ ఇచ్చిన ఆశీర్వాదం'అంటూ ఆ పోస్ట్‌లో రాసుకొచ్చింది . దానికి పూనమ్.. బాలయ్య పాటకి డ్యాన్స్ చేస్తున్న ఓ వీడియోను కూడా జత చేసింది. ఇందులో 'సమర సింహారెడ్డి' పాటకు ఆమె స్టేజ్ పై డ్యాన్స్ చేస్తుంటే ఉత్సాహంగా వీక్షించాడు బాలయ్య. ఇక అప్పటి ట్వీట్‌ని ట్యాగ్ చేస్తూ పూనమ్ తాజాగా మరో ట్వీట్ చేయగా ఇది క్షణాల్లో వైరల్ అయింది.బాలయ్య ఎప్పుడూ చిన్నపి ల్లాడిలా ఉత్సాహంగా ఉంటారని నేను ఎప్పుడూ చెబుతుం టాను. దేవుడు కొందరు వ్యక్తుల్ని ఓ లక్ష్యం కోసం సాధనంలా సృష్టిస్తాడు. అది సమయానుసారం బయటపడుతుంది అని రాసు కొచ్చింది. పూనమ్ కౌర్ చేసిన ఈ ట్వీట్ నందమూరి అభిమా నులను ఆనం దింపజేస్తుండగా,మెగా అభిమానుల ఆగ్రహం కట్టలు తెంచుకు నేలా చేస్తున్నాయి. పలువురు సోషల్‌మీ డియా యూజర్లు ఆమెపై ఘాటు కామెంట్లు చేశారు. బాలయ్య అన్న మాటలు మరిచిపో యావా?.. అంటూ మహిళలపై బాలకృష్ణ గతంలో చేసిన వివాదా స్పద వ్యాఖ్యలను గుర్తు చేస్తూ కొందరు ప్రశ్నిస్తున్నారు. పవన్ కళ్యాణ్, త్రివిక్రమ్‌ను కించపరిచిన నువ్వు, ఇప్పుడు బాలయ్యపై పొగడ్తలు ఎందుకు? అంటూ మరి కొందరు ఆమె వైఖరిని విమర్శిస్తున్నారు. సినిమాల్లో సక్సెస్ కాకపోవడంతో ఇలాంటి ట్వీట్లు చేసి ఫేమస్ అవ్వాలని చూస్తున్నావా? అంటూ నెటిజన్లు ఘాటుగా స్పందిస్తున్నారు. కాగా, ఇటీవలే బాలయ్య, ఎమ్మెల్యే హోదాలో చిరంజీవిపై సంచలన వ్యాఖ్యలు చేయగా, మెగాస్టార్ చిరంజీవి తాను వాటిని ఆమోదించబోనని ప్రెస్ నోట్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫ్యాన్స్ మధ్య ఇప్పటికే వాడివేడిగా సోషల్ మీడియా వార్ జరుగుతున్న వేళ, పూనమ్ ఈ ట్వీట్ చేసి మరింత హీట్ పెంచిందని ట్రోల్ చేస్తున్నారు.

# కుబేర మీ ముందుకు వచ్చేస్తున్నాడు..

## ధనుష్ ఫ్యాన్స్ రెడీనా..?




యాక్టర్‌గా, డైరెక్టర్‌గా, సింగర్‌గా ఇండియావైడ్‌గా సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న కోలీవుడ్ సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటాడు ధనుష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న ధనుష్ ఈ ఏడాది శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కుబేర సినిమాతో మంచి సక్సెస్ అందుకున్నాడని తెలిసిందే. సోషల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీని ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది. తెలుగులో మంచి టాక్‌తో నిర్మాతలకు కాసుల వర్షం కురిపించిన కుబేర.. తమిళంలో మాత్రం యావరేజ్ టాక్ తెచ్చుకుంది. ఇప్పటికే డిజిటల్ ప్లాట్‌ఫాంలోకి ఎంట్రీ ఇచ్చేసింది. కాగా థియేటర్లు, ఓటీటీలో ఈ సినిమాను మిస్సయిన వారి కోసం అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. కుబేర ఇక టీవీల్లో సందడి చేయనుంది. కుబేర అక్టోబర్ 5 (ఆదివారం) సాయంత్రం 5:30 గంటలకు స్టార్ మాలో ప్రీమియర్ కానుంది. మరి ఈ చిత్రానికి టెలివిజన్ ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి. కుబేర చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషించగా.. అక్కినేని నాగార్జున కీలక పాత్రలో నటించాడు. పాపులర్ బాలీవుడ్ యాక్టర్ జిమ్ సర్బ్ విలన్‌గా నటించాడు.



# రేవ్ పార్టీ కేసు.. చేయని తప్పుకు బలి చేశారంటూ హేమ ఆవేదన

తాను చేయని తప్పుకు తనను బలి చేశారంటూ టాలీవుడ్ సీనియర్ నటి హేమ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేవి నవరాత్రులు సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను దర్శించుకున్న హేమ అనంతరం మీడియాతో మాట్లాడింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కన్నీరు పెట్టుకుంది. నేను ప్రతీ ఏటా దుర్గమ్మ దర్శనానికి వస్తాను. అయితే ఈ సంవత్సరం ఒక ప్రత్యేకత ఉంది. గత ఏడాది మీరందరూ నాపై వేసిన నిందలను దుర్గమ్మ తుడిచిపెట్టింది. నేను చేయని తప్పుకి మీరందరూ నన్ను బలి చేశారు. దాని నుండి బయటపడటం నావల్ల కాలేదు. కానీ నాకు కొండంత ధైర్యాన్ని ఇచ్చి ఈరోజు నన్ను గుడికి వచ్చేటట్టు ఆ దుర్గమ్మ చేసింది. ప్రతిక్షణం తల్లీ నేనున్నాను నువ్వు ముందుకెళ్లు అని నన్ను బతికిచ్చింది. ఎన్ని జన్మలెత్తినా దుర్గమ్మ ఆశీస్సులు మర్చిపోలేను అని హేమ కన్నీళ్లతో చెప్పుకొచ్చింది. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులకు హేమ ఒక విజ్ఞప్తి చేస్తూ.. దయచేసి మీరు ఏదైనా వార్త వేసేటప్పుడు నిజా నిజాలు తెలుసుకుని వేయండంటూ కోరింది. కొన్ని నెలల క్రితం బెంగళూరులో జరిగిన ఓ రేవ్ పార్టీ కేసులో నటి హేమ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఈ విషయం టాలీవుడ్‌లో పెద్ద కలకలం రేగింది. అంతేకాకుండా నిర్వహించిన పరీక్షల్లో హేమ డ్రగ్స్ తీసుకున్నట్లుగా పాజిటివ్ వచ్చిందని పోలీసులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆమెకు నోటీసులు జారీ చేసి, విచారణకు పిలిచి బెంగళూరు పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే ఆ తర్వాత హేమపై నమోదైన కేసుపై కోర్టు స్టే విధించడంతో ఆమెకు కొంత ఊరట లభించింది. ప్రస్తుతం ఈ కేసు ఇంకా కోర్టులో నడుస్తుంది.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

TGTEL/25/A0977
తొవ్వ స్వాగతం
సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడానికి న్యాయపోరాటం చేస్తాం...

### లాయర్స్ పోరం రాష్ట్ర అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి



తొవ్వ, సెప్టెంబర్ 30. చౌటుప్పల్ :
గజ్వేల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కె ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బింగి స్వామి ఏర్పాటుచేసిన జర్నలిస్టుల సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ పాల్గొని జర్నలిస్టులు చెప్పినటువంటి వారి సమస్యలను విన్న తర్వాత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చేవరకు అదేవిధంగా వృత్తిపరమైనటువంటి సమస్యలు ఉంటే పరిష్కరించడం కోసం న్యాయపోరాటాలు చేయడానికి ఒక న్యాయవాదిగా సామాజిక కార్యకర్తగా ఎల్లప్పుడూ జర్నలిస్టులకు సపోర్టుగా ఉంటామని తెలియజేశారు ఈ సందర్భంగా తెలంగాణ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి మాట్లాడుతూ నర్రి స్వామి హైకోర్టు న్యాయవాదిగా అనేకమైనటువంటి కేసులు వాదిస్తూనే సామాజిక ఉద్యమాలు చేస్తూ న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పాటు కావాలని నిరంతరం కృషి చేయడం అభినందనీయమన్నారు అందుకే మా సంస్థ నుంచి శాలువతో అభినందపూర్వకంగా సన్మానిస్తున్నామని తెలియజేశారు కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మహేందర్, నరసింహ, గణేష్ తెలంగాణ సామాజిక చైతన్యత నాయకులు కొల మహేష్ ముదిరాజ్, వెంకట్ రెడ్డి నర్సింహారెడ్డి ఈసం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## వికలాంగురాలి జీవనోపాధికి ఆర్థిక సహాయం

### విశ్రాంత ఇన్కమ్ టాక్స్ అధికారి రాంసింగ్ నాయక్



తొవ్వ,గార్ల సెప్టెంబర్ 30బీ
కూలి పనులు చేసుకోవడానికి సహకరించని అవిటి అవివాహితురాలైన వికలాంగు రాలు జీవనోపాధి లేక దిగాలు పడుతున్న గిరిజన మహిళలకు నేనున్నాను అంటూ ఆర్థిక చేత అందించిన మానవతావాది విశ్రాంత ఇన్కమ్ టాక్స్ అధికారి గంగావత్ రాంసింగ్ నాయక్. గార్ల మండల పరిధిలోని చంద్రగిరి గ్రామానికి చెందిన భూక్య బోడియా కు భూక్య రోజా వికలాంగు రాలైన కూతురు ఉంది కన్న తల్లిదండ్రులకు భారం కాకూడదని కూలీ పనులకు వెళ్దామంటే అవిటితనం అడ్డు రావడం తో గ్రామంలో ఏదైనా చిన్నపాటి షాపు పెట్టుకుందామంటే ఆర్థికంగా లేకపోవడం మరోవైపు ప్రభుత్వం నుండి రుణ సహాయం వస్తుందని ఆశలు పెట్టుకొని తిరిగిన ఫలితం లేకుండా పోయిందని గత కొంతకాలంగా విచార పడుతున్న తరణం లో మానవసేవ సమాజ సేవ లో నేను సైతం అంటూ సమాజసేవయే లక్ష్యంగా తన వంతు కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద కిష్టాపురం గ్రామానికి చెందిన ప్రజల శ్రేయస్సును కోరుకునే గంగావతి రామ్ సింగ్ నాయక్ విషయాన్ని తెలుసుకొని వికలాంగురాలైన భుక్యా రోజాకు జీవన ఉపాధి కల్పించాలని సంకల్పంతో గ్రామంలో నిత్యవసర కిరాణం నడపడానికి తన వంతుగా 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి కిరణం షాపును ఏర్పాటు చేశారు. జీవనోపాధి కల్పించినందు గాను రోజా కుటుంబ సభ్యులు గంగావత్ రామ్ సింగ్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుకు సిపిఎం శ్రేణులు సన్నద్ధం కావాలి

### జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య




యాదాద్రి జిల్లా: రామన్నపేట:
తొవ్వ ప్రతినిధి: సెప్టెంబర్ 30
రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో మండలంలో సిపిఎం అభ్యర్థులను ఆదరించి ప్రజలు గెలిపించాలని, అభ్యర్థుల గెలుపు కోసం సిపిఎం కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు.స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో కూరేళ్ళ నరసింహ చారి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో గత కాలం నుండి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల పక్షాన గొంతుకై పోరాడుతున్న సిపిఎం శ్రేణులను ప్రజలు గ్రామీణ స్థాయిలో ఆదరించి సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, వార్డు సభ్యులుగా గెలిపించాలని కోరారు. ఓటర్లు డబ్బు, మద్యం ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా నిబద్ధతగా ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులను గెలిపిస్తే గ్రామాలు ఆదర్శంగా అభివృద్ధి చెందుతాయని గుర్తు చేశారు. సిపిఎం అభ్యర్థుల గెలుపు కోసం మండల వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని, ఎన్నికలకు సన్నద్ధం కావాలని, క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, మండల కమిటి సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్,బావండ్లపల్లి బాలరాజు,మీర్ ఖాజా అలీ,నాగటి ఉపేందర్,ఎండీ రషీద్, తొలుపునూరి శ్రీనివాస్,వేముల సైదులు,ఆవనగంటి నగేష్,మేడి గణేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ కుమార్,పుట్టల ఉదయ్ కుమార్, గంగదేవి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట మండలం జడ్పీటీసీ, ఎంపీపి సీట్లలో మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వాలి.




యాదాద్రి జిల్లా: రామన్నపేట:
తొవ్వ ప్రతినిధి :సెప్టెంబర్ 30
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రం లో మాదిగ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి మాదిగ అధ్యక్షతన నిర్వహించారు .ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ సుమారు డెబ్బై ఐదు ఏండ్ల భారత దేశ చరిత్ర లో ఎస్సీ కులాల్లో మెజారిటీ జనాభా కలిగిన మాదిగ కులం కు జనాభా నిష్పత్తి ప్రకారం విద్య ఉద్యోగ రాజకీయ అవకాశాలు కోల్పోతుంటే తెలుగు నేల మీద ఆత్మగౌరవ ఉద్యమం మాదిగ దండోరా (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి)– ఎమ్మార్పియస్ ను మంద కృష్ణ మాదిగ స్థాపించి ముప్పై ఏండ్లుగా ఉద్యమాన్ని గల్లీ నుండి ఢిల్లీ వరకు నడిపిస్తే ఇటీవల సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలమైన తీర్పునిస్తే తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశంలో వివిధ రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ అమలు అవుతుందని దీని ద్వారా మాదిగలకు న్యాయం జరుగుతుందని భావిస్తున్న ఈ తరుణంలో యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీపీ, జడ్పీటీసీ సీట్లను ఎస్సీ సామాజిక వర్గాలకి రిజర్వ్ చేసినట్లుగా పత్రిక ముఖంగా వార్తలు వస్తున్నాయని. రామన్నపేట మండలంలో ప్రతి గ్రామంలో ఎస్సీ లలో మెజారిటీ సామాజిక వర్గంగా మాదిగలు ఉన్నారు అని ప్రతి పార్టీ కూడా ఇన్ని సంవత్సరాలు రాజకీయ అవకాశాల్లో వెనుకబడిన మాదిగలకు జడ్పీటీసీ, ఎంపీపీ పదవులు దక్కేలా సీట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మాదిగల ఆవేదన ను ఆత్మగౌరవ కోణం లో చూడాలని కోరారు. మాదిగల విజ్ఞప్తి ని నిర్లక్ష్యంగా చుస్తే మా ఆవేదన అగ్రహంగా మారి మాదిగల నిరసనను తిరుగుబాటును చవి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లోఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులుఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు తొలితరం నేత ఈర్లపల్లి మల్లన్న మాదిగ, ఎమ్మార్పియస్ జిల్లా ఉపాధ్యక్షులు నల్ల స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి మాదిగ,ఎమ్మార్పియస్ పట్టణ ఇంచార్జీ బొడ్డు శంకర్ మాదిగ,సీనియర్ నాయకులు మేడి రాములు మాదిగ, గాదె సైదులు మాదిగ, నోముల శంకర్ మాదిగ, ముత్యాల లింగయ్య మాదిగ, వంగాల మారయ్య మాదిగ, సండ్ల శేఖర్ మాదిగ, సండ్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు .

## స్వదేశీ స్వాభిమానాన్ని చాటండి.

### –ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత ప్రముఖు శ్రీ రాంప్రసాద్.




బయ్యారం,తోవ్వ,సెప్టెంబర్ 30.
కులం ,మతం, పార్టీలు వేరైనా మనమంతా భారతీయులం, మన దేశంలో మన స్వదేశి స్వాభిమానాన్ని చాటాలని ఆర్ ఎస్ ఎస్ తెలంగాణ ప్రాంత సీనియర్ సంచాలకులు శ్రీ రాంప్రసాద్ అన్నారు. మంగళవారం ఆర్ఎస్ఎస్ శత దినోత్సవంను పురస్కరించుకొని, మండల కేంద్రంలోని రామాలయం నుండి బస్టాండ్ సెంటర్ మీదుగా, గాంధీ సెంటర్ నుండి రామాలయం వీధి వరకు బయ్యారం ఆర్ఎస్ఎస్ సీనియర్ సంచాలకులు నాయిని ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ రాంప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎన్నో విచ్ఛిన్నకరశక్తులు ఉన్న హిందూ బంధువులు సంఘటితమై స్వదేశ అభిమానాన్ని చాటారని అన్నారు 1925లో హెగ్డే ఆర్ఎస్ఎస్ సంఘాన్ని స్థాపించి దేశం నలుమూలల విస్తరింప చేశారని , దేశంలో మత ,కుల ప్రాంతీయ పార్టీలు విద్వేషాలు రెచ్చగొట్టినా చెక్కు చెదరలేదని, మనమంతా భారతీయులమనే సంఘటితంగా పోరాట చేయడం వలన, మన భారతదేశం ఐక్యంగా ఉందని గుర్తు చేశారు.ఆర్ఎస్ఎస్ ఏర్పడి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా,భారత మాత, ఆర్ ఎస్ ఎస్ కర్త హెగ్డే చిత్రం పాఠం వద్ద ఆయుధ పూజ ,జమ్మి పూజలు నిర్వహించారు.ఆర్ఎస్ఎస్ జెండా ఎగురవేశారు.ధ్వజారోహణం చేసి నమస్తే సదా వత్సలే...గీతాన్ని ఆలపించారు. వన్నం రామారావు భారత జాతీయ సమైక్యతకు, హిందూ సంఘటితం , సాంస్కృతి సంబంధించిన గీతాన్ని ఆలపించి ఉత్తేజ పరిచారు.ఈ కార్యక్రమంలో బయ్యారం గార్ల ఇల్లెందు ఆర్ఎస్ఎస్ ఇన్చార్జి భూక్యా రాంబాబు, గ్రామ ఆర్ ఎస్ ఎస్ సంచాలకులు బిజ్జ కనకయ్య ,గోపాల్ ,పృద్వి ఇస్కాన్ ,భూక్యా రాజు, వెంకన్న మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ కి సహాయం చేసిన వ్యక్తి కి సన్మానం.



బయ్యారం,తోవ్వ, సెప్టెంబర్ 30.
మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ కి ఎన్నోసార్లు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్న బయ్యారం మండల కేంద్రానికి చెందిన పోతుగంటి శ్రీనివాస్ బెంగుళూరులో కెమిస్ట్రీ లెక్చరర్ గా పని చేస్తు పలు స్వచ్ఛంద సంస్థలకు సహాయ సహకారాలు అందిస్తుంటారు.ఈ సందర్భంగా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ కి వారికీ చేసిన సహాయం గుర్తుగా సెప్టెంబర్ 5న జరిగిన గురు పూజోత్సవం కార్యక్రమానికి రాకపోవటంతో మంగళవారం శ్రీనివాస్ కు సన్మానం చేసి శాలువా కప్పి, జ్ఞాపికను ఇస్తూ సత్కరించారు.ప్రైవేట్ టీచర్స్ యూనియన్ కి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

## బీసీల రిజర్వేషన్ల జోలికి వస్తే ఖబర్దార్...

### టి ఎస్ సి వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోల మహేష్ ముదిరాజ్



తొవ్వ,సెప్టెంబర్ 30. సంస్థాన్ నారాయణపూర్ :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను ఖరారు చేసిన తరుణంలో కొంతమంది అగ్రవర్ణ వ్యక్తులు రిజర్వేషన్లను అడ్డుకోవాలని ఉద్దేశంతో హైకోర్టులో కేసు వేయడం చాలా విడ్డూరమైన చర్య అని తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలియజేశారు.బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని చూస్తే బీసీల అగ్రహానికి గురికాక తప్పదు అని హెచ్చరించారు.

## శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా కోదండరామ దేవాలయంలో అన్నదానం.



**బయ్యారం,తోర్వ్వ,సెప్టెంబర్ 30.**
మండల కేంద్రంలోని శ్రీ కోదండరామ దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు మంగళవారం అమ్మవారు దుర్గదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.అనంతరం అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన చార్యులు మాట్లాడుతూ దుర్గదేవి అమ్మవారిని పూజించడంతో సకల సుఖాలు సంక్రమిస్తాయని,అమ్మవారి కృపతో అష్టఐశ్వర్యాలు సంక్రమిస్తాయని ఆయన పేర్కొన్నారు.అనంతరం శ్రీ కోదండరామ దేవాలయంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం,ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమాన్ని గార్ల బయ్యారం సీఐ రవికుమార్,ఎస్ఐ తిరుపతి,ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ కృష్ణారెడ్డి,సెక్రటరీ కొల్లా వెంకటేశ్వరావు,ఉత్సవ కమిటీ సభ్యులు,అన్నదాన వితరణ దాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాన్న అర్ ఎం పి కూతురు ఎంబీబీఎస్

### -నాన్నను చూస్తూ డాక్టర్ అవ్వాలని కల

### -పేదరికాన్ని జయించి ఎంబిబిఎస్ సాధించిన కావ్య శ్రీ.



తొర్వ్వ, గార్ల సెప్టెంబర్ 30:
పేదరికం అనే నిచ్చెనమెట్లు ఆమెను అడ్డుకోలేకపోయాయి. "డాక్టర్ కావాలి" అని కల కన్న ఒక అమ్మాయి, కఠోర శ్రమతో, అకుంఠిత దీక్షతో, వైద్య విద్యలో ఒక సీటును సాధించాలని పట్టుదలతో అడుగులు వేసింది మరికంటి కావ్యశ్రీ. నాన్నను చూస్తూ డాక్టర్ కావాలని కలకని ఎట్టకేలకకు విజయం సాధించింది కావ్య శ్రీ. గార్ల మండల పరిధిలోని కొత్త పోచారం గ్రామానికి చెందిన ఆర్ ఎం పి డాక్టర్ మరికంటి ఉపేందర్ , నాగమణి కూతురు కావ్య శ్రీ నీట్ లో 356మార్కులు సాధించి ఎస్సీ కేటగిరిలో రాష్ట్ర స్థాయి 553 ర్యాంక్ ను, ఆల్ ఇండియా స్థాయి ర్యాంక్ 301759 ర్యాంక్ సాధించింది ఎంబీబీఎస్ సీట్ ను ఏ కోచింగ్ సెంటర్‌కు వెళ్లకుండా, ఏ ప్రత్యేక శిక్షణ లేకుండా దక్కించుకోవడంతో కుటుంబ సభ్యులు, తల్లితండులు ఆనందంలో మునిగిపోయారు.మండలంలోని ప్రముఖులు, రాజకీయ నాయకులు,మండల ప్రజలు కావ్య శ్రీ ని ప్రశంసించారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ...

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేమి



తొవ్వ వరంగల్ తూర్పు నియోజకవర్గం ,సెప్టెంబర్ 30:
ఈ రోజు సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని లి కరీం బాద్ లోని రంగాలీలా మైదానంలోనూ మరియు తూర్పు కోట,పడమరకోట,మధ్య కోట లో ఏర్పాటుచేసిన ప్రత్యేక సద్దుల బతుకమ్మ వేడుకలో గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు శ్రీ నన్నపునేని నరేందర్



పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడి, మహిళల సాంప్రదాయ పాత్రను ప్రతిబింబిస్తూ పండుగ వైభవాన్ని మరింతగా పెంచారు.లి పూల పరిమళాలు, సాంప్రదాయ గీతాలు, ఆటపాటలతో ఆలయ ప్రాంగణం ఉత్సాహభరితంగా మారింది. అనంతరం నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ %-% "బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక. ఇంటికి శాంతి, సమాజానికి ఐక్యత, దేశానికి సంస్కృతిని నిలబెట్టేది మహిళలే. మహిళలు ఉన్నచోట ఆనందం, శాంతి, సంపదలు నెలకొంటాయి. మహిళల పాత్రను గౌరవించే పండుగ బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక మహోత్సవం మాత్రమే కాదు, సమాజానికి స్ఫూర్తిదాయకం కూడా" అని అన్నారు.అలాగే భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలో సౌభాగ్యం, సిరిసంపదలు నిండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ ఆడపడుచులు మరియు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




స్థానిక ఎన్నికలో నిలబ డాలని ఖర్చు పెట్టిన నేతలకు గొంతుల్లో వెలకాయ ....

గత ఎన్నికలో కాంగ్రెస్ ఎమ్మెల్యే లను సొంత ఖర్చులు పెట్టుకొని గెలిపిస్తే తగిన శాస్తి జరిగిందానటున్న నేతలు ...

ఉమ్మడి జిల్లాలో రిజర్వేషన్ ల పై నేతల అలక .... తికమక ...

స్థానిక సంస్థలు వస్తున్నాయ్ గెలిపించిన ఎమ్మెల్యే మాట ఇచ్చాడు ,ఇక ఊరులో సర్పంచ్ ,మండలంలో జడ్పిటిసి , ఎంపిపి లు గా కుర్చీ లు ఎక్కేసి అధికారం చెలాయించవచ్చు,అనుకోని ఆశపడ్డ నేతలకు బిసి రిజర్వేషన్ ఝలక్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ ఇక అసెంబ్లీ ఎన్నికలో ఎమ్మెల్యే ల ఎన్నికల కోసం ఖర్చు' పెట్టుకున్నాం , గ్రామాల్లో సర్పంచు , ఎంపిటిసి , జడ్పిటిసి ఎన్నికలో కోసం సుమారుగా లక్షల రూపాయలు ఖర్చు చేసుకున్నాం ఎన్నికలో టికెట్ మాదే అని ప్రచారం చేసుకుని గెలిచిపోయినంత హడావుడి చేసుకొని తీరా ఇప్పుడు ఇలా అయ్యేసరికి ఏమి చేయాలో తెలియక పాచి వెలగకాయ గొంతులో పడిన చందాగా అయింది నేతల పరిస్థితి మారిపోయింది .

**రిజర్వేషన్లు.. తికమక!**
బీసీలకు 42శాతం రిజర్వేషన్ తర్వాత చేసిన జాబితా గందారగోళంగా మారింది. దాళితులు, గిరిజనులు ఉన్నచోట బీసీ రిజర్వేషన్ ప్రకటించడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఆదిలా బాద్ జి ల్లా బెజ్జూరు మండలం సుమ్మీర్ గ్రామంలో 311 మంది జనాభా ఉంటే అందాులో 303 మంది గిరిజనులు ఉండగా, 10మంది దాళితులు ఉన్నారు. కానీ ప్రభుత్వం ఇటీవల రిజ ర్వేషన్లలో గ్రామ సర్పంచ్ బీసీ మహిళకు కేటా యించారు. గ్రామంలో బీసీలే లేకున్నా రిజర్వేషన్ ప్రకటించడంపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు.రిజర్వేషన్ మార్పు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. అదేవిధాంగా ఇదే మండలంలోని తుమ్మలగూడెంలో 650మంది జనాభా ఉండగా అందాులో 325మంది ఓటర్లు ఉన్నారు. ఎక్కువ శాతం ఓటర్లు దాళితులే ఉన్నారు. గ్రామంలో ఒకే ఒక ఇల్లు బీసీ ఉండగా ఇక్కడ సర్పంచ్ రిజర్వేషన్ బీసీ మహిళకు కావడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది.ఇక ఖమ్మం జిల్లాలోని 2 ఎస్సి ఓటర్లు ఉంటే గ్రామం ఎస్సి కి రిజర్వ్ చేసింది మహబూబాబాద్ జిల్లా లో బంజారా గిరిజన ప్రాభల్యం ఎక్కువగా వున్నా తక్కువ గిరిజనలు వున్నా కేసముద్రం మండలాన్ని జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుల రిజర్వేషన్ ఎస్టీ మహిళా కు కేటాయించారు ఈ స్థానం పై ఎన్నో ఆశలు పెట్టుకున్న బిసి ఓసి నాయకులు ఇబ్బంది పడుతున్నారు గతంలో మహబూబాబాద్ జిల్లా జడ్పి చైర్మన్ ఎస్టీ మహిళా కు రిజర్వ్ కావడం ఈ సారి బిసి లకు వస్తదనుఉంటే జనరల్ ఆయేంది ఇది కొంత శుభ పరినామం కానీ గ్రూప్ లు ప్రభుత్వ వ్యతిరేకత ఏమవుతుంది చూడాలి ముఖ్యంగా ఆశలు పెట్టుకొని లక్షలు ఖర్చుపెట్టుకున్న నాయకులు మాత్రం ఈ రిజర్వేషన్ ల తో ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు రాజకీయ విశ్లేషకులు మేధావులు మాత్రం ఈ ఎన్నికలు చెల్లవని అంటున్నారు ,అక్టోబర్ 08 వచ్చే వరకు వేచి చూడక తప్పని పరిస్థితిలో నేతలు వున్నారు ,,ఏమవుతుంధో చూడాలి ,

## రోజూ ఖాళీ కడుపుతో ఓ యాపిల్ పండు తింటే..



రోజుకొక్క యాపిల్ తింటే డాక్టర్‌తో పని ఉండదని వైద్యులు చెప్పడం మీరు అనేక సార్లు వినే ఉంటారు. కెలోరీలు, పీచు, సి-విటమిన్, కాపర్, పొటాషియంలతో యాపిల్ మంచి పోషకాహారం. రోజుకొక్క యాపిల్ తింటే డాక్టర్‌తో పని ఉండదని వైద్యులు చెప్పడం మీరు అనేక సార్లు వినే ఉంటారు. కెలోరీలు, పీచు, సి-విటమిన్, కాపర్, పొటాషియంలతో యాపిల్ మంచి పోషకాహారం. మలబద్ధక సమస్యను నివారిస్తుంది. ఇది రక్తపోటును క్రమబద్ధం చేస్తుంది. అగ్న్యాశయానికి (పాంక్రియాజ్) మంచిది. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంట, తాపం, బాధల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. మంచి పోషకాలతో దండిగా ఉంటుంది. అందుకే త్వరగా ఆకలి వేయదు.బరువు తగ్గాలనుకునేవారికి యాపిల్ మంచి ఎంపిక. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఒక ఆపిల్ తింటే, అది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.యాపిల్ ప్రతిరోజు ఉదయం ఖాళీ కడుపుతో ఒక యాపిల్ తింటే పెద్ద మొత్తంలో ఫైబర్ అందుతుంది. యాపిల్స్‌లో యాంటీఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బరువు తగ్గడానికి యాపిల్స్ చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకుంటే వీటిని ఖచ్చితంగా మీ ఆహారంలో చేర్చుకోవాలి. రోజూ యాపిల్ తింటే అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేయడంలో కూడా సహాయపడుతుంది

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ

**- పూర్వోదయ పథకం కింద ఏపీకి నిధులు కేటాయించాలని వినతి**

**- రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి నిధులు అత్యవసరం అని వెల్లడి**

**- రాష్ట్రంలోని ప్రాజెక్టుల ప్రణాళికలను వివరించిన ముఖ్యమంత్రి**



ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక ప్రగతికి 'పూర్వోదయ' పథకం కింద ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమై ఈ మేరకు ఒక వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఈ నిధులే కీలకమని ఆయన నొక్కిచెప్పారు. దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్ కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుక బడిని ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు.



